

ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
బుధవారం 25-03-2026 పేజీలు : 16

## ఛత్తీస్‌గఢ్‌లో ముగిసిన మావోయిస్టుల శకం



- లొంగిపోయిన మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పాపారావు
- తొలితరం మావోయిస్టుగా పేరు

11 పేజీలో...

# చట్టం 'ప్రైవేటు'కు చుట్టం!

- ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇష్టారాజ్యం
- అమలుకాని ఫీజు నియంత్రణ చట్టం
- అధిక వసూళ్లపై చర్యలు శూన్యం
- కాగితాలకే పరిమితమైన ఫీజుల పట్టిక
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ




మెట్ పల్లి మార్చి 24 (విజన్ ఆంధ్ర) : పాఠశాల స్థాయిలో ఫీజు నియంత్రణ చట్టం ఉన్నప్పటి కీ అమలుకు నోచుకోవడం లేదు. చట్టం తమ చుట్టం అన్నట్లుగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు పేదవారిని దోచుకుంటున్నాయి. తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అందినకాడికి దండుకుంటున్నాయి. కనికరం చూపకుండా ఫీ'జులుం' చూపుతున్నాయి. రాజకీయ, ధన బలం ఒడదంతో ఫీజు నియంత్రణపై సంబంధిత విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేసున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

17 పేజీలో...

## జేఎన్టీయూలో ముగిసిన వార్షికోత్సవ వేడుకలు...



-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు...
-ఇక్కడే చదివి.. ముఖ్య అతిథులుగా రావడం సంతోషంగా ఉంది...
-డిప్యూటీ కలెక్టర్ లు మోక్షిత, శ్రావ్య...

చౌటకూర్ మార్చి 24( విజన్ ఆంధ్ర) : ముగిసిన టెక్నోఫెస్ట్ ఉత్సవాలు చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న 14వ టెక్నికల్ ఫెస్ట్ 2026 ఉత్సవాలు మంగళవారం సాయంత్రం ముగిసాయి. రెండు రోజుల పాటు ఫ్లాష్ మబ్, ట్రెడిషనల్ డే, వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.

11 పేజీలో...

## ఈ నెల 28న న్యూఢిల్లీ లో స్కోచ్ అవార్డు అందు కోనున్న వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

### జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన "స్మార్ట్ కిచెన్ ప్రాజెక్ట్"



కడప,మార్చి 24( విజన్ ఆంధ్ర) డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన,రుచికరమైన మధ్యాహ్న భోజనమును అందించేందుకు జిల్లాలో వినూత్నంగా చేపట్టిన స్మార్ట్ కిచెన్ విధానము ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు.ఈ స్మార్ట్ కిచెన్ విధానం ఒక మోడల్ గా ఉంటూ.మన్ననలు పొందుతోంది ఈ నేపథ్యంలో జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ ప్రాజెక్ట్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించి.ఈ ప్రాజెక్ట్ కు గాను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి గారు ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డు కు ఎంపికయ్యారు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం

15 పేజీలో...

## బోధన్‌లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్



మౌలిక సదుపాయాల మెరుగుదలకు చర్యలు తీసుకుంటాం..
ఓ.పీ సేవలను మరింతగా పెంపొందించాలని ఆదేశాలు...

9 పేజీలో...

## చేనేత సంఘాలలో జరిగిన అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

- చేనేత సహకార సంఘాల సమాచారం ఆర్టిఐ పరిధిలోకి రావా?
- నిర్లక్ష్య ధోరణిలో ఆర్టిఐ అధికారులు చేనేత కార్మికుని ఆవేదన
- బద్వేలు ఆర్డిఓ ఆఫీస్ ఎదుట నిరాహార దీక్ష

17 పేజీలో...

## సదాశివపేటలో విజిలెన్స్ దాడులు..

- హోటళ్లపై ఆకస్మిక సోదాలు..
- 22 గ్యాస్ సిలిండర్లు సీజ్!



10 పేజీలో...

## SGEF వారి ఆధ్వర్యంలో గుడిపాడులో ఉచిత ఐ క్యాంపు



పాల్వంచ ప్రతినిధి మార్చి24( విజన్ ఆంధ్ర) SGEFవారి ఆధ్వర్యంలో ఈరోజు గుడిపాడులో ఉచిత ఐ క్యాంపు నిర్వహించడం జరిగింది.

ఈ క్యాంపు పాల్వంచ బాలాజీ ఆప్టికల్స్ డాక్టర్ వి కిషోర్ గారు వారి బృందం ద్వారా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో SGEF చైర్మన్&ఫౌండర్ శ్రీ ఎన్ సురేష్ రెడ్డి ఐ క్యాంపును దగ్గరుండి ప్రారంభించి ఐ క్యాంపులో చూయించుకుని కళ్లద్దాలు అవసరమైన వారికి ఆ కళ్లద్దాలకు అయ్యే ఖర్చు నేనే భరిస్తానని తెలియజేయడం జరిగింది. దాంతో పాటుగా సురేష్ రెడ్డి గారు మాట్లాడుతూ పేద ప్రజలు వైద్యం విషయంలో ఇబ్బందులు పడకూడదని హెల్త్ క్యాంపులు నిర్వహిస్తానని మాట్లాడం జరిగింది

ఈ కార్యక్రమంలో డాక్టర్ యుగంధర్ రెడ్డి గారు మరియు ఎన్ఎస్ఆర్ గారి స్టాఫ్ ఎన్ఎస్ఆర్ టీం సభ్యులు గుడిపాడు గ్రామం ప్రజలు యువత పాల్గొనడం జరిగింది.

## అంతర్ రాష్ట్ర కబడ్డీ పోటీల కార్యక్రమానికి సీఐ టాటా బాబును ఆహ్వానించిన సర్పంచ్ మంజుల బడేసాబ్ యాదవ్



అలంపూర్ మార్చి 24 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం ఈడిగోనిపల్లి గ్రామంలో జరిగే శ్రీరామనవమి సందర్భంగా అంతర్ రాష్ట్ర కబడ్డీ టోర్నమెంట్ జరిగే కార్యక్రమానికి శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టాటబాబుని ఈడిగోనిపల్లి గ్రామ సర్పంచ్ మంజుల బడే సాబ్ యాదవ్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, నరేష్, కృష్ణ, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలను నమ్మవద్దు

భద్రాద్రి కొత్తగూడెం, ప్రతినిధి మార్చి 24 ( విజన్ ఆంధ్ర) : రంగాపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో చేతబడి అనే పేరుతో ముగ్గు వేసిన దానిని ఈరోజు.. మంగళవారం.. పాఠశాల ఉపాధ్యాయినీరాలు, అంగన్వాడి స్కూల్ టీచర్ ఇద్దరు కలిసి నీరు పోసి శుభ్రం చేశారు.. ఇదంతా కేవలం మూఢనమ్మకమని దీనివల్ల పిల్లలకు పెద్దలకు ఎవరికి ఎటువంటి హాని జరగదని తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయుని ర్యాలీ శభాష్ టీచర్ అమ్మ అంటూ తెలియజేస్తున్న గ్రామస్తులు...



# కల్వల ప్రాజెక్టును విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం...

**-2023లో మాట ఇచ్చిన నేటి ఎమ్మెల్యే సత్యనారాయణ**

**ఏండ్లు గడిచిన నిధులు లేవు ప్రాజెక్టు మరమత్తు లేదు**

**మత్స్య కార్మికులకు జీవనోపాధి కరువు....**

విజన్ ఆంధ్ర ( శంకరపట్నం మార్చ్ 24) : కల్వల ప్రాజెక్టు కు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరమని మత్స్య కార్మిక సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గద్దపాక, కల్వల ప్రాజెక్ట్ ఆధారిత, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు భూమ రవీందర్ మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో నాటి ప్రభుత్వము మత్స్య కార్మికుల జీవనోపాధి కోసం ఉచితంగా చేపలను అందించి ఇతర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకుందని, కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం గద్దపాక, కల్వల ప్రాజెక్ట్ 2023 లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు కలువల ప్రాజెక్టు గండి పడి నీరు, అందులో ఉన్న చేపలు దిగువకు ప్రవహించి తీరని అన్యాయం జరిగిందని, భారీ వర్షాలకు కల్వల ప్రాజెక్ట్ గండి పడటంతో నాటి పాలకులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, నేటి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్, బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నాటి మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి రథసారధి చైర్మన్ నేటి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, నాటి ప్రతిపక్ష నాయకులు ,నేటి అధికారపక్ష కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి నష్టాన్ని అంచనా వేసి రైతులకు, మత్స్య కార్మికులకు తగిన న్యాయం చేసి ప్రభుత్వ పరంగా కలువల ప్రాజెక్టు మరత్తుకు నిధులు విడు దల చేసి ఆదుకుంటామని హామీలు ఇచ్చారు. 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ పార్టీ నాయకులు నేటి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, రెండుసార్లు కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా గెలిచి, నేడు కేంద్ర హోం శాఖ సహాయ



మంత్రిగా సేవలందిస్తున్న బండి సంజయ్ కి మత్స్య కార్మిక పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులం ఆధ్వర్యంలో అనేక వినపతి పత్రాలు అందజేశామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కూడ కల్వల ప్రాజెక్టు కు నిధులు విడుదల చేయకపోవడం చాలా బాధాకరమని, మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఇప్పటికైన స్పందించి ఇచ్చిన మాట ప్రకారం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వము ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాయంలో కల్వల ప్రాజెక్టు కు నిధులు విడుదల కృషి చేసి మరమ్మ పనులు మొదలుపెట్టి, శంకరపట్నం, వీణవంక మండలాలకు చెందిన రైతులను, మత్స్య కార్మికులను ఆదుకొని కుటుంబాలకు అండగా ఉండాలని కోరుచున్నాం.



# క్షయ వ్యాధికి చికిత్స ఉంది భయపడాల్సిన అవసరం లేదు

**– ఆర్.ఎం.పి పిఎంపి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమ్ముల సాగర్**

బైంసా :మార్చ్ 24:విజన్ ఆంధ్ర : క్షయ వ్యాధికి చికిత్స ఉంది కాబట్టి ఎటువంటి భయాందోళన పడవలసిన అవసరం లేదని ఆర్ఎంపి పి.ఎం.పి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమ్ముల సాగర్ అన్నారు క్షయ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే ఆరు నుంచి తొమ్మిది నెలల్లో చికిత్స అందిస్తే పూర్తిగా నయమవుతుందన్నారు ఈ క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు 1982లో డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికి కారణమైన బ్యాక్టీరియాను కనుగొన్న రోజును గుర్తు చేసుకుంటూ ఈరోజు అనగా 25 మార్చిను ప్రపంచ క్షయవాది నివారణ దినోత్సవం గా జరుపుకుంటున్నారు ఈ వ్యాధి గాలి మార్గం ద్వారా సోకే వ్యాధి కావడంతో దగ్గు తుమ్ములు సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ముఖ్యంగా రెండు వారాలకు పైగా దగ్గు జ్వరం బరువు తగ్గడం నీరసం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రులకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు ఈ వ్యాధి కఫా పరీక్ష తెమడ పరీక్ష ఎక్స్రే సిబి నాట్ పరీక్షల ద్వారా ఈ వ్యాధిని గుర్తించవచ్చు అన్నారు క్షయ వ్యాధి సోకినట్లు నిర్ధారణ అయితే ఆరు నుంచి తొమ్మిది నెలలు చికిత్స చేసుకుంటే మందులు వాడితే నయమవుతుందన్నారు అదేవిధంగా మధ్యలో చికిత్స ఆపకూడదన్నారు ఈ చికిత్స ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోఉ దని గుర్తు చేశారు పరీక్షలు మందులు ఉచితంగానే అందిస్తారని సూచించారు ఈ విషయాన్ని ప్రపంచ క్షయ వాది నివారణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సూచించారు



# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు...

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్..**

విజన్ ఆంధ్ర( శంకరపట్నం మార్చి 24) : అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆకలేరని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం లో భాగంగా మండల పార్టీ నాయకులను యువజన నాయకులను కేశవపట్నం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి, కేశవపట్నం పోలీస్ స్టేషన్ లోని బంధించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ప్రదాత, తెలంగాణ గాంధీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి టిఆర్ఎస్, బి ఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసి తెలంగాణ రాష్ట్రం లో పేద ప్రజానీకానికి అండగా నిలిచారని, 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి హామీ లేదు. పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు కరువు చేస్తూ నిరంకుశ పాలన కొనసాగిస్తుందని, బిఆర్ఎస్వి



ఆధ్వర్యంలో యువత అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శ్రీకారం చుడితే, పాలకులు నిరంకుశంగా వ్యవహరిస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవాలని ముందస్తుగా తెల్లవారుజామునే పార్టీ నాయకుల ఇండ్లలోకి చేరుకొని కేశవపట్నం పోలీసులు తమను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారని, ఎన్ని అరెస్టులు ఎన్ని కేసుల అయిన అదిరేది లేదు, బెదిరేది లేదు, నాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలకు సిద్ధమై ఉద్యమాలు చేసిన టిఆర్ఎస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి ప్రజా సంక్షేమ ధ్యేయంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని మహిపాల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు నాంపల్లి ఆదిత్య, గుర్రం శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## నరేందర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 24, (విజన్ ఆంధ్ర) : స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ వాస్తవ్యులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతకుంట్ల నరేందర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బాధతప్త హృదయంతో తెలిపారు. నరేందర్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 30ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఎళ్లవేళలా నాకు అండగా నిలిచిన చిరకాల మిత్రున్ని కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఇది వ్యక్తిగతంగా నాకు, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. నరేందర్ రెడ్డి మరణ వార్తను జీర్ణించుకోలేక పోతున్నానని బాధతప్త హృదయంతో కడియం తెలిపారు.

## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లు ఆమోదం పొందడం హర్షనీయం




స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 24, (విజన్ ఆంధ్ర): తెలంగాణ న్యాయవాదుల భద్రతకు రూపొందించిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయమని బార్ అసోసియేషన్స్ ఘన్‌పూర్ అధ్యక్షులు, టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ కనకం రమేష్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో రమేష్ మాట్లాడుతూ న్యాయవాదులపై జరుగుతున్న దాడుల ఘటనలను కట్టడి చేయడంతో పాటు వారికి రక్షణ కల్పించేందుకు ఈ బిల్లు ఉపయోగపడుతుందని అన్నారు. గతంలో జరిగిన అడ్వకేట్ దంపతులు వామనరావు హత్యల నేపథ్యంలో న్యాయవాదులకు తగిన భద్రత కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు తెలిపారు. న్యాయవాదుల భద్రత, గౌరవాన్ని కాపాడే దిశగా ఈ చట్టం మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ బిల్లుకు ఆమోదం తెలపడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇతర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిగాల రవీందర్, మారపాక ప్రలక్ష్మణ్, గుర్రపు బాబు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బంగారు పుస్తెలు బహూకరణ

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 24, (విజన్ ఆంధ్ర) : చిల్పూరు గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోని అమ్మవారికి హైదరాబాద్ కు చెందిన వాస్తవ్యులు ఆర్ సునీల రెడ్డి మూడు గ్రాముల మిశ్రమ బంగారు పుస్తెలు (2) మంగళవారం దేవస్థాన అధికారులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొలిచిన కోర్కెలు తీర్చే దేవుడు శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి అని అన్నారు. ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఈవో లక్ష్మీ ప్రసన్న, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు రంగాచార్యులు, ఆలయ సిబ్బంది మోహన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# మృత్యువుతో పోరాటం.. సాగు కోసం ఆరాటం!

### సిరిపురం రైతుల 'రైల్వే' కష్టాలు: వందలాది ఎకరాలకు వెళ్లేందుకు దారి లేక విలవిల

### ట్రాక్ కింద కాలువే దిక్కు.. ట్రాక్టర్లు వెళ్లే వీల్లేక సాగుకు బ్రేక్!

మర్పల్లి, మార్చి 24(విజన్ ఆంధ్ర): అన్నదాతకు అడుగడుగునా కష్టాలే ఎదురవుతున్నాయి. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు వేధిస్తుంటే, మరోవైపు మౌలిక సదుపాయాల లేమి సాగును ప్రశ్నార్థకం చేస్తోంది. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని సిరిపురం గ్రామంలోని రైల్వే లైన్ అవతల ఉన్న వందలాది ఎకరాల సాగు భూములకు వెళ్లేందుకు సరైన దారి లేక రైతులు ప్రాణాలకు తెగించి రైల్వే ట్రాక్‌లను దాటుతున్నారు. ఈ సమస్యపై అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలోని రైల్వే లైన్ అవతల వందలాది ఎకరాల సారవంతమైన భూములు ఉన్నాయి. ఈ భూములే ఇక్కడి వందలాది రైతు కుటుంబాలకు ప్రధాన జీవనాధారం. అయితే, పొలాలకు వెళ్లడానికి ప్రస్తుతం రైల్వే ట్రాక్ కింద ఉన్న ఒక చిన్న కాలువ (కల్వర్టు) మాత్రమే ఏకైక మార్గంగా మారింది. దీనిపై అధికారులను వివరణ కోరగా, "అది కేవలం వర్షపు నీరు వెళ్లడానికే, మనుషులు లేదా వాహనాల కోసం కాదు" అని తేల్చి చెప్పడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఆధునిక వ్యవసాయంలో కీలకమైన ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, విత్తనాల బండ్లు ఆ చిన్న కాలువ గుండా వెళ్లే అవకాశం లేదు. దీంతో సాగు పనులు సకాలంలో పూర్తి కాక రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను మూటగట్టుకుంటున్నారు. పొలాలకు వెళ్లక తప్పని పరిస్థితుల్లో రైతులు ప్రమాదకరంగా రైల్వే ట్రాక్‌ను దాటుతున్నారు. ఏమరుపాటుగా ఉంటే




ప్రాణాలు పోయే ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వందలాది ఎకరాలకు వెళ్లేందుకు ఈ చిన్న కాలువ తప్ప మరో దారి లేకపోవడం ఇక్కడి రైతుల దౌర్భాగ్యం అని రైతులు మదన పడుతున్నారు.

ప్రస్తుతం ఉన్న కాలువను వెంటనే లిమిటెడ్ హైట్ సబ్‌వే మార్చాలని లేదా వాహనాలు, యంత్రాలు వెళ్లడానికి వీలుగా కొత్త అండర్ పాస్ నిర్మించాలని గ్రామ రైతులు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, రైల్వే ఉన్నతాధికారులు స్పందించి తమ సాగు కష్టాలను తీర్చాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# జాతీయ స్థాయిలో బాల్కొండ సర్పంచ్‌కు గౌరవం

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి.) మార్చ్ 24:- నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గం వైన బాల్కొండ(అల్లకొండ)మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గాండ్ల రాజేష్ కు అరుదైన గౌరవం లభించడం పట్ల ప్రముఖులు అర్షం వ్యక్తం చేసారు. ఇందుకు సంబదించిన వివరాలు ఇలా ఉన్నాయి." ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగ " జాతీయ సర్పంచ్ సంవాద్ ఆన్లైన్ పోటీలను 18 మార్చ్ నుండి 20 వరకు దేశ వ్యాప్తంగా సర్పంచులకు నిర్వహించిన " నీటి కంటే ముందు " (పాని కి పహలే) క్విజ్ పోటీలో బాల్కొండ సర్పంచ్ గాండ్ల రాజేష్ కు జాతీయ స్థాయిలో మూడవ స్థానం రావడం జరిగింది. దేశ స్వతంత్రం అనంతరం మొట్ట మొదటి సారిగా బాల్కొండ (అల్లకొండ) గ్రామ పంచాయతీ ఏన్నికల్లో గ్రామ ప్రజలు డిగ్రీ, పి. జి, బి. టేక్ చదివిన విద్యా వంతుల్ని ఎంపిక చేయడం విశేషం.

**పలువురి హర్షం**

నిజామాబాదు జిల్లా పూర్వ అల్ల కొండ (బాల్కొండ) సర్పంచ్ గాండ్ల రాజేష్ కు జాతీయ స్థాయిలో మూడవ స్థానం వచ్చి నందుకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నేషనల్ యూత్ ప్రాజెక్టు యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ దక్షిణ ఆసియా మైత్రి సదస్సు అధ్యక్షులు మోతె రామా గౌడ్, చైర్మన్ వి. సత్య గౌడ్, సెక్రెటరీ జనరల్ బ్రహ్మరౌతూ నర్సింగ్ రావు, అల్లకొండ జిల్లా పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షులు గొల్ల మల్లేష్, అధ్యక్షులు భూసం సత్య నారాయణ, సంయుక్త కార్యదర్శులైన డాక్టర్ ప్రవన్ కుమార్ సుత్రావే సంతోష్ కుమార్ బి నరేష్ కుమార్, హర్షం వ్యక్తం చేశారు.




# కేశవపట్నంలో జెసిబితో తాడిచెట్ల తొలగింపు...

### జీవనోపాధి కోల్పోతున్నాం...

### అధికారులు స్పందించి తగ్గిన న్యాయం చేయాలి...

### కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు ఎల్లయ్య...

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 24) : కేశవపట్నం గ్రామంలో నిరంకుశంగా వ్యవహరిస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుడు, జెసిబి యజమాని తాడి చట్లను తొలగించి తమకు జీవనోపాధి కరువు చేస్తున్నాడని కేశవపట్నం గ్రామ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు గోడిశాల ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుడు జెసిబి యజమాని కల్లేపల్లి కిరణ్ అనే వ్యక్తి నిరంకుశంగా వ్యవహరిస్తూ గ్రామంలోని కళ్ళు గీత కార్మికులకు జీవనోపాధి కల్పించే తాడి చెట్లను తన సొంత జెసిబి తో ఎలాంటి అనుమతులు లేకుండ తొలగించాడని ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి



లేకుండా తాడిచెట్ల ను తొలగించడంతో జెసిబి యజమాని కిరణ్ పై హుజురాబాద్ ఎక్సైజ్ అధికారులకు, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు కూడ చేశామని అక్రమంగా అనుమతులు లేకుండా నిరంకుశంగా వ్యవహరించి తాడి చెట్లను తొలగించిన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుడు, జెసిబి యజమానిపై కేసు నమోదు చేసి కల్లు గీత పారిశ్రామిక సంఘం కార్మికులకు తగిన న్యాయం చేయాలని కోరుచున్నాడు, లేకుంటే ఆందోళనలు చేస్తామని ఎల్లయ్య హెచ్చరించారు.

# అక్రమ అరెస్టులతో బిఆర్ఎస్వీ ఉద్యమాన్ని ఆపలేరు

**- చేతనైతే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి.**

**- బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు తుప్పుడు నరసింహ.**

**- నందిగామలో బిఆర్ఎస్వీ, బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్**

నందిగామ:మార్చ్ 24(విజన్ ఆంధ్ర న్యూస్): అక్రమ అరెస్టులతో బిఆర్ఎస్వీ ఉద్యమాన్ని ఆపలేరని,చేతనైతే విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు తుప్పుడు నరసింహ ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్వీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు నివ్వగా మంగళవారం ఉదయం నందిగామ పోలీసులు బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు తుప్పుడు నరసింహ,మరియు బిఆర్ఎస్ నాయకులు దార సురేష్,ఎర్రగారి స్వామి,ఏకుల రవీందర్ లును ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా తుప్పుడు నరసింహ మాట్లాడుతూ ఇలాంటి అక్రమ అరెస్టుల ద్వారా ప్రజా వ్యతిరేకత నుండి ప్రభుత్వం తప్పించుకోలేదన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మాణం అవుతోందని,వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ప్రభుత్వం విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న తీరు పూర్తి విరుద్ధంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు.అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని,ఎవరైనా స్వేచ్ఛగా తమ నిరసనలు తెలుపవచ్చు అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు,మాటల వరకే పరిమితం అయ్యాయని విమర్శించారు. ఇలాంటి అక్రమ అరెస్టుల ద్వారా ప్రజా వ్యతిరేకత నుండి ప్రభుత్వం తప్పించుకోలేదని,విద్యార్థి విభాగం నుండి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నమన్నారు.
ప్రభుత్వం ఇకనైనా మేల్కొని విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి,ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.

## గొర్రెగుండంలో ఫ్లోరైడ్ రహిత వాటర్ ప్లాంట్ ప్రారంభం

మల్యాల, మార్చి 24 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మల్యాల మండలంలో గొర్రెగుండం గ్రామంలో ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటి ఆధ్వర్యంలో మనోస్ యూనిదాస్ స్పెయిన్ వారి ఆర్థిక సహాయంతో ఫ్లోరైడ్ రహిత మంచి నీటి పథకం లో భాగంగా వాటర్ ప్లాంట్ ను గ్రామ సర్పంచ్ సుంకే అంజలి లచ్చయ్యా సంస్థ సుపీరియర్ మదర్ అన్సీ ప్రారంభించినారు. ప్రతి ఒక్కరూ సురక్షిత మంచి నీరు త్రాగడం వలన ఆరోగ్యంగా ఉంటారు గ్రామంలో ప్రతి ఒక్కరూ ప్రతి రోజు వాడాలని ప్రజల ఆరోగ్యమే కాపాడాలని సంస్థ గ్రామాలలో వాటర్ ప్లాంట్ ను అందిస్తున్నాకీ అన్నారు ఈ కార్యక్రమంలో
ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ జిసా సిస్టర్ ఎలిసి,సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రూప, స్రవంతి, రమేష్,మౌనిక, సుంకే లచ్చయ్య, మాజీ సర్పంచ్ మెరుగు అనిల్, ఉప సర్పంచ్ ఎడ్ల మమత - లచ్చయ్య, వార్డ్ మెంబర్ సుంకే నర్సయ్య వార్డు సభ్యులు భైరవేణి పద్మ - శంకరయ్య వార్డు సభ్యులు
మదుగుల మల్లయ్య. (ప్లాంట్ కమిటీ అధ్యక్షులు) జంబీ గంగాధర్ కారోబర్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఐటీసీ గేటు వద్ద రిలే నిరాహార దీక్ష

బూరుగంపాడు మండల ప్రతినిధి 24 (విజన్ ఆంధ్ర ) బూర్గంపహాడ్,సారపాకలోని ఐటీసీ కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 13వ వేతన ఒప్పందంలో పెండింగ్ అంశాలు పరిష్కరించాలని, 14వ వేతన ఒప్పంద ప్రక్రియను కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీతోనే జరిపించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఐటీసీ గేటు వద్ద రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. బీఆర్టీయూ, ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, బీఎంఎస్ తదితర ట్రేడ్ యూనియన్ల నాయకులు ఈ రిలే నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీకి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్, కో కన్వీనర్లు పాటి సోమిరెడ్డి, సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళన విరమించేది లేదన్నారు. న్యాయమైన కోర్కెలను యాజమాన్యం తీర్చేంత వరకు రిలే దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. ఐటీసీ పీఎస్పీడీ పేరుతో పంచ్కార్డు ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులకు, ప్లాంటేషన్ కార్మికులకు ఇస్తున్న వేతనాలకు అదనంగా రోజుకు రూ.500 ఇస్తూ వేతన ఒప్పందంలో పెంచిన మొత్తం బేసిక్ లో కలపాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు మొత్తం వేతనంపై ఎలాంటి సీలింగ్ లేకుండా 20 శాతం బోనస్ ఇవ్వాలన్నారు. సీ-4ఎల్, బీ-1 ఎల్ గ్రేడ్లు వెంటనే తీసివేయాలని, వీఆర్ఎస్ స్కీం అమలు చేసి ఫైనల్ సెటిల్మెంట్ పునరుద్ధరించాలన్నారు. కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగ నియామకంలో సీనియారిటీ ప్రకారం పర్మినెంట్ చేయాలని, స్కిల్ మాట్రిక్స్ ప్రతి ఏడాది అమలు చేయాలని, 26 డ్యూటీలు ఇచ్చి వీక్లీ ఆఫ్ కు కూడా వేతన ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం దీక్షా శిబిరాన్ని బీఆర్టీయ నుండి సానికొమ్ము శంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొనకంచి శీను. ఏఐటీయూసీ నుండి సింగంనేని ప్రసాద్. బీఎంఎస్ నుండి బీజం

## టీబీని తరిమికొడదాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం: డాక్టర్ రాజేష్ పిలుపు



పెన్ పహాడ్, మార్చి 24( విజన్ ఆంధ్ర) "క్షయ వ్యాధి పట్ల భయం వద్దు.. అవగాహనే మన ఆయుధం! అందరం కలిసికట్టుగా పోరాడితేనే టీబీ రహిత సమాజాన్ని నిర్మించగలము" అని మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఉద్ఘాటించారు. మంగళవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద నిర్వహించిన భారీ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ.. రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు. టీబీ అనేది గాలి ద్వారా వ్యాపించే వ్యాధి అయినప్పటికీ, క్రమం తప్పకుండా మందులు వాడితే దీనిని సంపూర్ణంగా నయం చేయవచ్చని ఆయన భరోసా ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక పరీక్షలతో పాటు, ఖరీదైన మందులను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని, వ్యాధిగ్రస్తులకు పోషకాహారం కోసం ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు,నర్సులు పాల్గొన్నారు.

# మండలంలో మాయమైన జ్యోతిబాపూలే పాఠశాలను వెతికి తీసుకురావాలి



**భద్రాద్రి జిల్లా విద్యార్థుల హక్కులను ఖమ్మంలో ఎందుకు తాకట్టు పెట్టారు?.**

**జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలి.**

**సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్.**

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 24 సేవాలాల్ సేన టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు. వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ టేకులపల్లి మండలంలోని నిరుపేద వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం మంజూరైన మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల గడచిన 10 సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాలో కొలువుదీరడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటి అని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ తీవ్రంగా ప్రశ్నించారు.
2016-17 విద్యా సంవత్సరంలో టేకులపల్లి మండల కేంద్రంలోనే అట్టహాసంగా ప్రారంభమైన ఈ పాఠశాల కేవలం కొన్ని నెలలకే సౌకర్యాల నెపంతో ఖమ్మం జిల్లాకు తరలించబడింది. నాటి నుంచి నేటి వరకు (2026) అంటే దాదాపు 10 ఏళ్లు గడుస్తున్నా, తిరిగి సొంత మండలానికి తీసుకురావడంలో అధికారుల జాప్యం వెనుక ఉన్న మతలబు ఏమిటి అని అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా విడిపోయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పడి ఏడేళ్లు దాటినా మా జిల్లాకు కేటాయించిన పాఠశాల పక్క జిల్లాలోనే ఎందుకు కొనసాగుతోందనీ మన జిల్లా అధికారులకు మన విద్యార్థుల ప్రయోజనాల కంటే పొరుగు జిల్లా ప్రయోజనాలే ముఖ్యమా అని ప్రశ్నించారు.టేకులపల్లి మండల మ్యాప్ లో ఉండాల్సిన పాఠశాల మాయమైందని దీనిపై రెడ్ లైన్ వేసి మరీ వెతకాల్సిన దుస్థితిని ప్రభుత్వం కల్పించిందని సురేష్ నాయక్ ఎద్దేవా చేశారు. 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖమ్మంకు వెళ్లి చదువుకోవడం వల్ల స్థానిక గిరిజన, బిసి విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. స్థానికంగా భవనాలు లేవా? లేక నిర్మించే ఉద్దేశం లేదా? అని ప్రశ్నించారు. పదవ తరగతి బోర్డు పరీక్షలు రాయడానికి విద్యార్థులు పడుతున్న అవస్థలను ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా గుర్తించాలని దాదాపుగా 60 కిలో మీటర్లు ప్రయాణం చేస్తూ మండలానికి చేరుకొని పదవ తరగతి బోర్డు పరీక్షలు రాస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని సీరియస్ గా పరిగణించాలనీ టేకులపల్లి మండలంలో ప్రభుత్వ స్థలాలు, భవనాలు అందుబాటులో ఉన్నప్పటికీ పాఠశాలను ఇక్కడికి తరలించకపోవడం వెనుక ఉన్న అదృశ్య శక్తులెవరో తేల్చాలనీ. వెంటనే విచారణ జరిపి, వచ్చే విద్యా సంవత్సరం (2026-27) నుండి పాఠశాల టేకులపల్లిలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో, సేవాలాల్ సేన ఆధ్వర్యంలో మండల ప్రజలు, విద్యార్థి సంఘాలతో కలిసి జిల్లా కలెక్టరేట్ ముట్టడికి కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి లౌడియా వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరుపల లాలు నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, ధరావత్ కో క్యా నాయక్, ధరావత్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు రైతులు మార్చి 25 లోపు దరఖాస్తులు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి జనార్ధన్

అలంపూర్ మార్చి 24 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఐజ మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా యాసంగి- 2025 సంవత్సరానికి సంబంధించినటువంటి గడువు తేదీ రేపటితో అనగా 25-03-2026 తో ముగియనున్నది, కాబట్టి రైతు సోదరులు తప్పకుండా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. మంగళవారం రైతుల నుండి రైతు భరోసా దరఖాస్తులు వ్యవసాయ అధికారులు స్వీకరించారు. రైతు భరోసా కీ కావలసిన పత్రాలు పట్టాదారు పొలం పాస్ పుస్తకం, బ్యాంకు పాస్ పుస్తకం ఆధార్ కార్డు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు తేజస్విని, లోకరాజ్, విజయ్ కుమార్, జయన్న, రైతులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

### నిరుపేదలకు ఆర్థిక భరోసా -- కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, మార్చి 24 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిరుపేదలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి (జివీ=ఖీ) ద్వారా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పంపిణీ చేశారు. షాపూర్ నగర్‌లోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో మొత్తం ఎనిమిది మందికి రూ. 4,50,000 విలువైన చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన రాజేష్ కుమార్, లావు సప్పు, శ్రీలేఖ, ముద్దుల బాబు, మహమ్మద్ హుస్సేన్, మాధవి, చిన్న స్వామి, విశాలాక్షి లకు ఈ ఆర్థిక సహాయం అందింది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఆర్థికంగా పెద్ద ఊరట కలిగించే సంక్షేమ పథకమని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు చికిత్సకు సంబంధించిన రసీదులు సమర్పిస్తే, వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పెంపుపై దృష్టి సారించాలి

వెల్గండ మార్చి 24 (విజన్ ఆంధ్ర). మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ భూగర్భ జల దినోత్సవం ఎన్జీఓ ఆర్డీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భూగర్భ జల శాఖ జిల్లా అధికారి డి.దివ్య జ్యోతి, వెల్గండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలు భూగర్భ జలాలను రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ ఆర్డీఓ చిన్నమ్మథామస్,మండల వ్యవసాయాధి కారిణి మంజుల, ఉప సర్పంచ్ ఎర్ర.శ్రీనివాస్ ముదిరాజ్ , ఇరిగేషన్ ఏఇ మాల్యా, మాజీ ఉప సర్పంచ్ క్యాసరపు వెంకటయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్, పంచాయితీ కార్యదర్శి గిరి గౌడ్, బయ్య మల్లయ్య ,వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, రేవల్లి మనస రాజు, ముదికొండ కవిత రమేష్, పసునోజు వాణి పురుషోత్తం, మారేపల్లి మంజుల శ్రీను, పిల్లి దేవేందర్ ముదిరాజ్, శిరుశనగండ్ల శేఖర్, జంగిలి ఆనంద్ ,రవీందర్ రెడ్డి, మట్ట భరత్ గౌడ్,రషీద్, కొయ్యల పుల్లయ్య, కృపానందం,బొడ్డం కృష్ణ రెడ్డి, రాజు, రాము, రమేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో ఎస్ఆర్ నాయక్ నగర్‌లో

# విద్యుత్ సమస్యలకు పరిష్కారం దిశగా అడుగులు

**- బీఆర్ఎస్ నాయకుల వినతితో కదిలిన విద్యుత్ శాఖ**

**- అధికారుల ప్రత్యక్ష పరిశీలన, త్వరిత పరిష్కారానికి హామీ**



కుత్బుల్లాపూర్, మార్చి 24 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ఆదేశాలతో ఎస్ఆర్ నాయక్ నగర్ ప్రాంతంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ అధికారులు చర్యలు ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, మాజీ ప్రెసిడెంట్ ఆలూరి వెంకట శేషాచారి అందించిన వినతి పత్రం మేరకు అధికారులు స్పందించారు. ఇటీవల ఎస్ఆర్ నాయక్ నగర్, పరిసర కాలనీల్లో తరచూ పవర్ సరఫరా అంతరాయం, నిర్వహణలో లోపాలు చోటుచేసుకోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన జీడిమెట్ల ఎలక్ట్రికల్ డీఈ శ్రీనివాసులు తో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో ఎస్ఈ కరుణాకర్ బాబు, డీఈ శ్రీనివాసులు, ఏడీఈ వీరేశం, స్థానిక ఏఈ కృష్ణ తదితర సిబ్బంది సంఘటన స్థలాన్ని సందర్శించి సమస్యలను సమగ్రంగా పరిశీలించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇస్తూ మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల తరఫున బీఆర్ఎస్ నాయకులు ఆలూరి వెంకట శేషాచారి, గుబ్బల లక్ష్మీనారాయణ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పీవీ భాస్కర్ రెడ్డి, సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, సింహాచలం, నాగలక్ష్మి, కృష్ణ కిషోర్, సోమేశ్వరరావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షునిగా ఆరేపల్లి...

**ఉపాధ్యక్షులుగా దండు, కలకుంట్ల**

**నియామక పత్రం అందించిన జిల్లా అధ్యక్షులు ప్రభాకర్..**



విజన్ ఆంధ్ర ( శంకరపట్నం మార్చ్ 24) తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షునిగా ఆరేపల్లి ఓదేలు, ఉపాధ్యక్షులుగా దండు సమ్మయ్య, కలకుంట్ల సాగర్ లను నియామకము చేసి నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు క్యా దాసి ప్రభాకర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జలకాంతం ఆదేశం మేరకు మొలంగూర్ శివారులో గల శ్రీ లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో అంబేద్కర్ యువజన సంఘం మండల సమావేశాన్ని నిర్వహించి నూతన సంఘాన్ని సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో, సమావేశంలో నూతన అధ్యక్షునిగా తాడికల్ గ్రామానికి చెందిన ఆరేపల్లి ఓదేలు, ఉపాధ్యక్షులుగా గద్దపాక గ్రామానికి చెందిన కనుకుంట్ల సాగర్, మొలంగూర్ గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన, సీనియర్ జర్నలిస్ట్, శంకరపట్నం ప్రెస్ క్లబ్ ఐజేయు మాజీ అధ్యక్షులు సామాజిక ఉద్యమకర్త, దండు సమ్మయ్య లను నియమించి నియామక పత్రాన్ని అందజేసినట్లు జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఓదేలు, ఉపాధ్యక్షులు సమ్మయ్య, సాగర్ తమ నియామకానికి కృషిచేసిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులకు మండల నాయకులకు ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గం నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు దాసారపు భద్రయ్య, రామగిరి రాములు, కనకం సూరయ్య, బండారి స్వప్న తిరుపతి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప ప్రధాన కార్యదర్శులు బొజ్జ రవి, మైసాని మనోహర్, మైనాల నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు తప్పట్ల అంజయ్య, అధికార ప్రతినిధి గడ్డం నాగరాజు, జిల్లా, మండల సీనియర్ నాయకులు కిష్టయ్య, సతీష్, శ్రీనివాస్, నరసయ్య శంకర్, భాస్కర్, నాగయ్య, సమ్మయ్య, సంపత్, చంద్రమౌళి, స్వామి, రవి, రాజ్ కుమార్, మహేష్ వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధిపై ప్రభుత్వ నిర్లక్ష్యం బహిర్గతం

**- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ విమర్శలు**

**- రద్దయిన పనులనే సభలో ప్రస్తావన**

**- నగరాభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఎక్కడ?**

కుత్బుల్లాపూర్, మార్చి 24 (విజన్ ఆంధ్ర): తెలంగాణ బడ్జెట్ సమావేశాలు 2026-27లో భాగంగా నిర్వహించిన ప్రశ్నోత్తరాల సందర్భంగా హైదరాబాద్ నగర అభివృద్ధి అంశంపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు గుప్పించారు. నగరాభివృద్ధి విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, ప్రజల తరఫున తాను ప్రశ్నిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నెడీ చెప్పిన "రోడ్లు మంచిగా ఉండడం వల్లే దేశం అభివృద్ధి చెందుతుంది" అనే వ్యాఖ్యను ప్రస్తావిస్తూ, మౌలిక వసతుల ప్రాధాన్యతను గుర్తుచేశారు. హైదరాబాద్ అభివృద్ధిలో బిఆర్ఎస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని పేర్కొంటూ, ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ ద్వారా 40కి పైగా ప్రాజెక్టులు, 47 ప్రధాన పనులు చేపట్టి ఫ్లైఓవర్లు, లింక్ రోడ్లు నిర్మించి



ట్రాఫిక్ సమస్యను 30-40 శాతం వరకు తగ్గించామని తెలిపారు. ఈ అభివృద్ధిని గుర్తించిన నగర ప్రజలు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను తిరిగి గెలిపించారని అన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.15,500 కోట్లను కేటాయించినప్పటికీ, పనుల పురోగతి దాదాపు శూన్యంగా ఉందని విమర్శించారు. ఈ విధంగా కొనసాగితే మిగిలిన పనులు పూర్తి కావడానికి దశాబ్దాలు పడుతాయా అని ప్రశ్నించారు. కుత్బుల్లాపూర్ ప్రాంతానికి సంబంధించిన పైప్లైన్ రోడ్డు పనులు రద్దు అయినప్పటికీ, వాటినే సభలో ప్రస్తావించడం ప్రభుత్వ పనితీరును ప్రశ్నార్థకంగా మారుస్తోందన్నారు. మియాపూర్--కూకట్పల్లి వై జంక్షన్ పనులు కొనసాగుతున్నాయని చెప్పినా, వాస్తవానికి పనులు ప్రారంభం కాలేదని ఆరోపించారు. ఎన్ హెచ్-44 నుంచి రామిరెడ్డి నగర్ వరకు చేపట్టే లింక్ రోడ్డు పనుల విషయంలో కూడా స్పష్టత లేకపోవడాన్ని ఆయన ఎత్తిచూపారు. బాచుపల్లి చౌరస్తా ఫ్లైఓవర్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అదేవిధంగా, పేట్ బషీరాబాద్ సర్వే నంబర్ 25/1 వద్ద ఉన్న కీలక రోడ్డును అభివృద్ధి చేయడాన్ని హెచ్ఎండిఏ అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. వాటర్ వర్క్స్ శాఖ అనుమతులు ఇచ్చినప్పటికీ పనులు ముందుకు సాగకపోవడం విచారకరమన్నారు. దూలపల్లి--కొంపల్లి రహదారి పనులు, బోయిన్‌పల్లి--సుచిత్ర--కొంపల్లి--మేడ్చల్ ఫ్లైఓవర్ పనులు కూడా నిలిచిపోయాయని, ఎన్ హెచ్ ఏ ఐ స్థాయిలో సమన్వయం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు చేస్తూనే ఉన్నారని, కానీ నగరాభివృద్ధిపై ఎప్పుడూ సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. నగర ఎమ్మెల్యేలతో సమన్వయ సమావేశం నిర్వహిస్తామని ఇచ్చిన హామీ కూడా నెరవేర్చలేదన్నారు. చివరిగా, రాజకీయాలకు అతీతంగా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే హైదరాబాద్ నగరాభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన కోరారు.

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో

## రైతుల సమస్యలపై మంత్రి తుమ్మల కు వినతి పత్రం

తొర్రూరు మార్చ్24(విజన్ ఆంధ్ర) పాలకుర్తి నియోజకవర్గం లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలనుపరిష్కరించాలని ఎమ్మెల్యే యశస్వి రెడ్డి వినతి పత్రం సమర్పించి నియోజకవర్గంలో అభివృద్ధి పై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖమంత్రి నీ కోరారు. నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్లలో సరైన మౌలిక వసతులు లేవని గోడౌన్ కొడతాను తీర్చాలని కోరారు. రైతుల పంటలను అమ్ముకునే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తొర్రూర్ కొడకండ్ల పాలకుర్తి ప్రాంతాల వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రికి వినతి పత్ర సమర్పణ లో తోరూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ తిరుపతిరెడ్డి కొడకండ్ల మార్కెట్ కమిటీ నల్ల ఆండాలు శ్రీరామ్ తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మన్ బొట్టు నాయక్ కొడకండ్ల వైస్ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్, మల్లారెడ్డి సాయి కృష్ణ రైతు ప్రతినిధులుగా పాల్గొన్నారు.

## లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉండాలి

### -గృహ నిర్మాణ శాఖ డీఈఈ భగవంతరావు



గాదిగూడ, మార్చి 24(విజన్ ఆంధ్ర):ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ డీఈఈ భగవంతరావు అన్నారు.మంగళవారం గాదిగూడ మండలంలోని సావిరి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.అనంతరం పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు.ఇందిరమ్మ ఇండ్లకు సామూహికంగా గృహ ప్రవేశం చేయడానికి ఏప్రిల్ మూడవ వారం వరకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. లబ్ధిదారులు తమ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డాక్రే మీరా బాయి సదాశివ్,పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్,హౌసింగ్ ఏఇ రాకేష్,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రపంచ నీతి దినోత్సవ వేడుకలు...

### వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నీటి వినియోగంపై అవగాహన...



విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 24) : ప్రపంచానికి దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జి వెంకట్ ఆధ్వర్యంలో రైతులకు గ్రామాల్లోని రైతు వేదికల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె భాగ్యలక్ష్మి హాజరై మాట్లాడారు. ఐక్యరాజ్యసమితి నీటి విభాగం సూచన మేరకు నీతి వినియోగంపై అవగాహన కల్పించడం జరుగుతుందని, నీటి పొదుపు ఎంతో ప్రాధాన్యత సంచరించుకుందని, నీటిని పొదుపుగా వినియోగించి పర్యావరణాన్ని కాపాడుతూ పంటలను పండిస్తూ దిగుబడులు పొందాలని సూచించారు. భూగర్భ జలాలపై రైతులకు అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భూగర్భ జల అధికారి శ్యాం ప్రసాద్ నాయక్, సర్పంచులు శ్రీలత, విద్యాసాగర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తెలుగు పద్య నాటకాలను ప్రోత్సహించాలి

పెన్ పహాడ్,మార్చి 24( విజన్ ఆంధ్ర ): ప్రభుత్వం తెలుగు పద్య నాటకాలను ప్రోత్సహించాలని, నాటక సమాజాల సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు.. గిలకత్తుల పుల్లయ్య. గుండు వెంకటేశ్వర్లు కోరారు. సూర్యాపేట జిల్లా ..పెన్ పహాడ్ మండలం పొట్లపాడు గ్రామంలో సోమవారం రాత్రి. శ్రీ సీతారామాంజనేయ స్వామి కళాకారులచే ...శ్రీ .తడకమళ్ళ రామచంద్రరావు రచించిన "దమయంతి స్వయంవరం" నాటకమును ప్రదర్శించిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలుగు పద్య నాటకాలు అంతరించిపోకుండా నేటి కాలపు యువతీ యువకులను ప్రోత్సహించి. అట్టి కళలకు జీవం పోసే విధంగా పాలకులు తోడ్పడాలని వారు కోరారు. అంతరించిపోతున్న కళలను మళ్లీ ముందుకు తీసుకురావాలనే సంకల్పంతో ఆనాటి సీనియర్ కళాకారులు నేటి యువతీ యువకులను. బాల బాలికలను ప్రోత్సహిస్తూ చాలా రోజులు కష్టించి .ఇలాంటి పద్య నాటకాలు నేర్పించి ప్రదర్శిస్తున్నట్లు వారు తెలిపారు. దీనికి తోడుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుకూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.

అనంతరం కళాకారులను ప్రోత్సహిస్తూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో.. నాటక సమాజాల సమైక్య మాజీ జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి శ్రీనివాస్. దమయంతి స్వయంవరం నాటకం సంగీత దర్శకుడు బాసంపల్లి యాదగిరి. జిల్లా బాల భవన్



సూపరిండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి. దమయంతి స్వయంవరం నాటకంలో.. నటించిన పాత్రధారులు.... ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న.

సీనియర్ జర్నలిస్టు ధనియాకుల వెంకటేశ్వర్లు. చల్లా సత్యనారాయణ రెడ్డి. . బెల్లంకొండ యాదగిరి . బాసంపల్లి జగదీష్. ఏలే నారాయణ. ధనియాకుల సత్యనారాయణ. రాగి భాస్కరాచారి . దాచేపల్లి లక్ష్మి. కందిమళ్ల నాగలక్ష్మి. . గుత్తికొండ సుదర్శన్ రెడ్డి. నారాయణ సత్యనారాయణ రెడ్డి. ప్రభాకర్ రెడ్డి. పద్మావతి. రఘునాథమ్మ. గోధుమల ఈశ్వరమ్మ . చల్లా సంచాక్షరి. చెరుకు కృష్ణయ్య. చల్లా ప్రసీద. నెమ్మని సాంబయ్య.. గురులింగాచారి. నరసింహాచారి. ప్రేక్షకులు పాల్గొన్నారు.

## నామాపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయ అభివృద్ధి కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ఏ గ్రామంలో ఏర్పాటు చేసిన హనుమాన్ ఆలయానికి సంబంధించిన అభివృద్ధి కమిటీని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధి, నిర్వహణ మరియు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఈ కమిటీ మూడు సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వర్తించనుంది.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడం, పూజా కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించడం, పండుగలను ఘనంగా నిర్వహించడం కమిటీ ప్రధాన లక్ష్యాలుగా నిర్ణయించుకుంది.

కమిటీ సభ్యులు ఇలా ఉన్నారు గౌరవ అధ్యక్షుడిగా సర్పంచ్ మాదాస్ అనిల్, చైర్మన్‌గా మెరుగు రాజా గౌడ్, వైస్ చైర్మన్‌గా జూకంటి శంకర్ రావు, క్యాషియర్‌గా మద్దుకుంట బాల్ రాజు, ప్రధాన కార్యదర్శిగా గుండవేని తిరుపతి, కార్యదర్శిగా సుద్దాల రాజు ఎన్నికయ్యారు.కార్యవర్గ



సభ్యులుగా దీకొండ దశరథం, నిమ్మల గోపాల్, అకారం బాలచంద్రం, బండిపెల్లి నవీన్ గౌడ్, కొండం మనోహర్ రెడ్డి, గుండవేని కుమార్, ప్యారం చంద్రం, గున్నాల రాజు, గుడికందుల నర్సిరెడ్డి లను ఎన్నుకున్నారు.గ్రామ ప్రజల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని కమిటీ సభ్యులు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా ఎల్వోసీ పత్రాల పంపిణీ...

### - ఆపదలో ఆర్థిక అండ

### -చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారుల కు సహాయం అందజేత

కుత్బుల్లాపూర్, మార్చి 24 (విజన్ ఆంధ్ర): ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో సీఎంఆర్ఎఫ్ (జవీ=ఖీ) ఎల్వోసీ పత్రాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ రాజీవ్ గృహకల్పకు చెందిన కుం వావిలాల పూర్ణిమ, ప్రగతి నగర్‌కు చెందిన రోళ్ళకంటి రాజులకు ఎల్వోసీ పత్రాలను అందజేశారు. ఈ పత్రాలను బిఆర్ఎస్ నాయకులు నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, నాయకుడు పరుష సత్యనారాయణ యాదవ్ లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నిజాంపేట్‌కు చెందిన వావిలాల పూర్ణిమ తండ్రి వి. వెంకటేశ్వర్ రెడ్డికి రూ. 6 లక్షలు, ప్రగతి నగర్‌కు చెందిన రోళ్ళకంటి రాజు తండ్రి దేవదాసుకు రూ. 2 లక్షల విలువైన ఎల్వోసీ పత్రాలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా



బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందే ఆర్థిక సాయం అవసరమైన సమయంలో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. లబ్ధిదారులకు ఇలాంటి సహాయం త్వరితగతిన అందేలా చర్యలు కొనసాగించాలని కోరారు.

ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

# డాక్టర్ అఫీజాకు ప్రశంసాపత్రం



విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ :World TB Day (ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం) సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ చేత పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అఫీజా కి క్షయవ్యాధి నిర్మూలనలో అందించిన విశేష సేవలకు గాను ప్రశంసాపత్రం అందజేశారు.జిల్లాలో క్షయవ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో డాక్టర్ అఫీజా కీలక పాత్ర పోషించారు. రోగుల గుర్తింపు, సమయానికి చికిత్స అందించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి అంశాలలో ఆమె చేసిన కృషిని జిల్లా అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా డాక్టర్ అఫీజా మాట్లాడుతూ, క్షయవ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సమాజం కలిసి పనిచేస్తే ఈ వ్యాధిని పూర్తిగా నివారించడం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆర్డీవో పార్థసింహారెడ్డిని సన్మానించిన చన్‌వెల్లి సర్పంచ్



చేవెళ్ల,మార్చి 24 (విజన్ ఆంధ్ర) : ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండాలని చేవెళ్ల మండల పరిధి చన్‌వెల్లి గ్రామ సర్పంచ్ గుండన్నగారి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల ఆర్డీవో కె. పార్థసింహారెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సేవలు మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రైతులు, పేదలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలు త్వరగా పరిష్కారం కావాలని కోరారు. అనంతరం ఆర్డీవో పార్థసింహారెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటం

## - యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రపంచ శాంతి కోసం యువత ముందుకు రావాలి- - ప్రజా సంఘాల పిలుపు

బాచుపల్లి, మార్చి 24 (విజన్ ఆంధ్ర): అమర వీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతిని పురస్కరించుకుని బాచుపల్లి మండలంలోని పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రగతి నగర్‌లోని సుందరయ్య భవన్ నుండి భగత్‌సింగ్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల కన్వీనర్ వెంకటరామయ్య, సిఐటియు నాయకుడు రాథోడ్ సంతోష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బాలపేరు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వాసు, ప్రగతి నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులు మాట్లాడుతూ భగత్‌సింగ్ బ్రిటిష్ వలసవాదానికి వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసి పోరాటాలు నడిపిన గొప్ప విప్లవకారుడని కొనియాడారు. కేవలం 23 ఏళ్ల వయస్సులోనే స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన భగత్‌సింగ్ త్యాగం యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. నేటి యువత కూడా ఆ స్ఫూర్తితో సామ్రాజ్యవాద, వలసవాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం పెరుగుతున్న నేపథ్యంలో శాంతి పరిరక్షణకు అన్ని దేశాలు కట్టుబడి ఉండాలని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న సంఘర్షణలు, ఆర్థిక ఆంక్షలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు



యుద్ధాలను వ్యతిరేకిస్తున్నప్పటికీ, కొన్ని శక్తులు ఆధిపత్య ధోరణితో ముందుకు సాగడం అన్యాయమని విమర్శించారు. భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా విదేశీ వలసవాదానికి వ్యతిరేకంగా పోరాడే దేశాలకు మద్దతు ఇవ్వాలని, దేశ పాలకులు కూడా సామ్రాజ్యవాద దాడులను ఖండించాలని డిమాండ్ చేశారు. ప్రపంచ శాంతి కోసం ఐక్య ఉద్యమాలు నిర్మించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పివైఎ, సిఐటియు, యంగ్ వర్కర్స్, డీవైఎఫ్ఐ, ఎయిడబ్ల్యూఏ, కెవిపిఎస్ సంఘాల నాయకులు బాల వెంకటేశ్వర్లు, భాస్కర్, కర్ణాకర్, రాజేశ్వరరావు, మార్క్స్, ముబారక్, వంశీ, ధనుష్, రాజేష్, శ్రీనివాస్ తదితరులతో పాటు విద్యార్థులు, కార్మికులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# కరెంటు వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

## - కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



చేవెళ్ల,మార్చి 24 (విజన్ ఆంధ్ర): ప్రజల సమస్యల పరిష్కారం మా ప్రాధాన్యత అని కౌన్సిలర్ మీనాక్షిసత్యనారాయణ తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీ దేవునిఎర్రవల్లి 3వ వార్డులో నెలకొన్న కరెంటు వోల్టేజ్ సమస్యపై స్థానికులు తనను కలిసి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే మంగళవారం అధికారులతో చర్చించి చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ పరిష్కారం కోసం కృషి చేసినట్లు తెలిపారు. చేవెళ్ల ఏఈ, ఏడి ఆధ్వర్యంలో నూతన 100 వోల్టేజ్ ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేయించినట్లు చెప్పారు. దీంతో స్థానికులకు ఎదురవుతున్న వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. ఇకపై కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ చర్యపై వార్డు ప్రజలు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సామ మాణిక్య రెడ్డి, విఠల్ రెడ్డి, రాజ్ రెడ్డి,కృష్ణ రెడ్డి, కటికే ఈశ్వర్ జీ, చీర శ్రీనివాస్, మహేందర్, రమేష్, కరికే మహిపాల్ యాదవ్, మాణిక్యం, రవీందర్, గోపాల్, రవి, శ్రీనివాస్, మల్లేష్, రవీందర్, రమేష్, హరిజన్ రామకృష్ణ, యాదయ్య, చాకలి సువన్, శంకర్, పత్తి సత్యనారాయణ, రాఘవ, అంగరెల్లి రాజు, కంకంటి శామలయ్య, ఎదిరే రాములు, మంగలి నర్సిములు, సాలే శేఖర్, పాటి మల్లారెడ్డి, దాతన్నగారి సుదర్శన్, మంగలి శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## - డీఎంహెచ్ఓ డా. కె. రవికుమార్ నాయక్

వెల్దండ మార్చి 24 (విజన్ ఆంధ్ర) : ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య మిషన్" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్పెషలిస్ట్ వైద్య శిబిరాలను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. రవికుమార్, వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ పేర్కొన్నారు. మంగళవారంవెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ క్యాంపు ప్రారంభించారు.ఈ సందర్భంగా శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. జిల్లా ఆసుపత్రి నుంచి వచ్చిన స్త్రీరోగ నిపుణులు, శిశు వైద్యులు, ఎముకల వైద్యులు, కంటి వైద్యులు, దంత వైద్యులు మరియు జనరల్ ఫిజిషియన్లు పాల్గొని వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స మరియు మందులను అందించారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు వారి గ్రామాల వద్దే అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ప్రపంచ క్షయవ్యాధి (టిబి) నియంత్రణ దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం రెండో దశలో భాగంగా, 14 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికీ ఎక్స్ రే స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. టిబి లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, సమయానికి చికిత్స తీసుకుంటే టిబి పూర్తిగా నయం అవుతుందని వివరించారు. ప్రజల్లో టిబి పై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని, టిబి వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజం మొత్తం కలిసి పనిచేస్తే టిబిని పూర్తిగా నిర్మూలించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. భీమానాయక్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ వైద్య బృందం డా. సమీరా , డా. ప్రమోద్, డా. సాయి తేజ, డా. లత, , డా. స్ఫూర్తి, డా. ఖదీర్ స్థానిక వైద్యాధికారి డా.సింధు, పర్యవేక్షణ అధికారులు మురళీకృష్ణ , మనోజ్. కవిత , సుమిత, ప్రమోద్, డిస్ట్రిక్ట్ వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్ర.శ్రీనివాస్ ముదిరాజ్ , మాజీ ఉప సర్పంచ్ క్యాసరపు వెంకటయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ , పంచాయితీ కార్యదర్శి గిరి గౌడ్, బయ్య మల్లయ్య ,వార్డు సభ్యులు పోలాది మల్లీశ్వరి రంగనాథం, రేవల్లి మనస రాజు, ముదికొండ కవిత రమేష్, పసునోజు వాణి పురుషోత్తం, మారేపల్లి మంజుల శ్రీను, పిల్లి దేవేందర్ ముదిరాజ్, శిరుశనగండ్ల శేఖర్ , జంగిలి ఆనంద్ ,రవీందర్ రెడ్డి, మట్ట భరత్ గౌడ్,రషీద్ , కొయ్యల పుల్లయ్య , కృపానందం,బొద్దం కృష్ణ రెడ్డి, ఫార్మసీ ఆఫీసర్ అనిత, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, లక్ష్మణ్, గోవర్ధన్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శంకరన్న సేవకు దక్కిన సముచిత గౌరవం

**- చేగూర్ ఉపసర్పంచ్ ఆవులమంద శివశంకర్.**

**- ఓబీసీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు శుభాకాంక్షలు తెలిపిన శివశంకర్.**

నందిగామ:మార్చి 24(విజన్ ఆంధ్ర న్యూస్) : షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న సేవకు తెలంగాణ రాష్ట్ర ఓబీసీ విభాగం చైర్మన్‌గా సముచిత గౌరవం దక్కిందని చేగూర్ ఉపసర్పంచ్ ఆవులమంద శివశంకర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఓబీసీ విభాగం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు నందిగామ మండల పరిధిలోని చేగూర్ ఉపసర్పంచ్ ఆవులమంద శివశంకర్ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆవులమంద శివశంకర్ మాట్లాడుతూ వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో ఓబీసీ వర్గాల అభ్యున్నతి,సంక్షేమం మరింత వేగంగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆయన పదవీకాలంలో సమాజంలోని వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగి, అభివృద్ధి పథంలో మరింత ముందడుగు సాగుతారన్నారు.

## కొండగట్టు జయంతి ఏర్పాట్ల పరిశీలన

మల్యాల, మార్చి 24 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):కొండగట్టు అంజన్న చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మరియు ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం ఆలయ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పార్కింగ్ సమస్య లేకుండా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణకు పక్కా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. త్రాగునీరు, వైద్య సదుపాయాలు మరియు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

?భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్లు మరియు ప్రసాద వితరణ సజావుగా సాగేలా చూడాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులతో మా ఉద్యమాన్ని ఆపలేరు

**- పెంట్లవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి పిలుపులో భాగంగాలి**

**- బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పెంట్లవెల్లి ఎస్ఐ పవన్ కుమార్**

కొల్లాపూర్ మార్చి 24 : (విజన్ ఆంధ్ర) : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా పెంట్లవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఎస్సై, పవన్ కుమార్ ముందస్తు అరెస్ట్ అరెస్టు చేసి కొన్ని సూచనలు చేసి వదిలేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, అక్రమ అరెస్టులతో మా ఉద్యమాలను ఆపలేరని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక రోజుకు ఒక అబద్ధపు హామీని ప్రచారం చేస్తూ సమయాన్ని కాలయాపన చేస్తున్నారే తప్ప ప్రజలకు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని, అలాగే ఇటీవల ప్రజలు మరొక సమస్యతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అది వంటగ్యాస్ కు సంబంధించిన విషయమని, ఇటు ప్రజలు అటు వ్యాపార హోటల్ యజమానులు గ్యాస్ సిలిండర్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాళ్ళ ఇబ్బందుల దృశ్య చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని మా



టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో సోమవారం పిలుపు రావడంతో పెంట్లవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఎస్సై, పవన్ కుమార్ ముందస్తు అరెస్టు చేయడం జరిగిందని వాళ్ళు అన్నారు. కార్యక్రమంలో పెంట్లవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీసులు ఉన్నారు.

## కొండ వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు



భీమదేవరపల్లి మార్చి 24 (విజన్ ఆంధ్ర) శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్త కొండ నందు దేవాదాయ ధర్మాదాయ వరంగల్ జిల్లా ఇన్స్పెక్టర్ అనిల్, ఈఓ కిషన్ రావు సమక్షంలో నిర్వహించిన హుండీ లెక్కింపు నందు నోట్లు 10,47,020 కాయిన్స్ 1,03,365 మొత్తం 11,50,385 హుండీ ఆదాయం వచ్చినది. వెండి బంగారం తిరిగి హుండీ లో వేయడం జరిగినది. 15 నోట్లు విదేశీ కరెన్సీ వచ్చినది.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు హరి హర సేవాసమితి హన్మకొండ శ్రీ శ్రీనివాస సేవా సమితి హన్మకొండ సరస్వతి సేవాసమితి కొత్త కొండ గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## బోధన్‌లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్

**మౌలిక సదుపాయాల మెరుగుదలకు చర్యలు తీసుకుంటాం..**

**ఓ.పీ సేవలను మరింతగా పెంపొందించాలని ఆదేశాలు...**

బోధన్, మార్చి 24 (విజన్ ఆంధ్ర): బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలోని అవుట్ పేషంట్ బ్లాక్, కాన్పుల విభాగం, ఇమ్యూనైజేషన్ గది, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, ఇతర విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా. శ్రీనివాస్ ప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాహుల్ లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా ఆసుపత్రికి అనునిత్యం ఎంతమంది రోగులు, ఎక్కువగా ఎలాంటి వ్యాధులకు సంబంధించిన చికిత్సల కోసం వస్తున్నారు అని ఆరా తీశారు. ఆసుపత్రిలో నెలకొని ఉన్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఒకే గైనకాలజిస్టు డాక్టరు సేవలు అందుబాటులో ఉన్నందున మరో గైనకాలజిస్టును నియమించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. ముఖ్యంగా అవుట్ పేషంట్



రోగులకు అందిస్తున్న సేవలను మరింతగా పెంపొందించాలన్నారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. వైద్య సేవలలో లోపాలు ఉ ంటే ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. అన్ని రకాల ఆరోగ్య సేవలను స్థానికంగానే అందించాలని, అత్యవసరం అయితేనే జిల్లా జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలని సూచించారు.

## మూగ జీవాలకు గాలి కుట్టు నివారణ టీకాలు వేయించాలి:ఎంసీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి

మార్చ్ 24(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం నేరడ గ్రామంలో మంగళవారం నాడు చిట్యాల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పశు వైద్య శిబిరం ను చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి ప్రారంభించారు.58 ఆవులకు 103 గేదెలకు గాలి కుట్టు వ్యాధి నివారణ టీకాలు వేసారు. అనంతరం ఎంసీ చైర్మన్ మాట్లాడుతూ మూగ జీవాలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని అన్నారు ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకటేశం, మార్కెట్ కమిటీ కార్యదర్శి జానయ్య,వెటర్నరీ డాక్టర్లు వి అభినవ్ జే అమరేందర్, చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,కోనేటి యాదగిరి,దుబ్బాక అరుణ వెంకటరెడ్డి,నాయకులు శిర బోయిన కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



## తప్పుల్లేని ఓటర్ల జాబితానే లక్ష్యం: ఆర్డీవో వేణుమాధవరావు



పెన్ పహాడ్, మార్చి 24 ( విజన్ ఆంధ్ర) : రాబోయే ఎన్నికల దృష్ట్యా పారదర్శకమైన, తప్పుల్లేని ఓటర్ల జాబితాను రూపొందించడమే ప్రధాన లక్ష్యమని ఆర్డీవో వేణుమాధవరావు పేర్కొన్నారు. ఎస్.ఐ.ఆర్ ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రస్తుత 2025 జాబితాతో క్షుణ్ణంగా సరిపోల్చుతూ, అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి కొత్త జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బిఎల్వోలు అప్రమత్తంగా ఉండి, ఓట్ల జతపరచడం, సవరణల ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు.

తహసిల్దార్ ధారావత్ లాలు నాయక్ మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన కొత్త ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అనంతరం ట్రైనర్ రమేష్ బిఎల్వోలకు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, వివిధ గ్రామాల బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సబ్సిడీలను లబ్ధిదారుల ఎకౌంట్లో జమ చేయాలి

**- కార్పొరేటర్ పద్మ డిమాండ్**



కొత్తగూడెం మండల రిపోర్టర్ మార్చి 25(విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యాస్ సిలిండర్ హామీ సబ్సిడీని తక్షణమే విడుదల చేయాలని 16 వ డివిజన్ కార్పొరేటర్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా నాయకురాలు మునిగడప పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం 16వ డివిజన్లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు మూడు హామీలను ఇవ్వడం జరిగిందని,అందులో కేవలం ఉచిత బస్సు పథకం మాత్రమే అమలవుతుందని మునిగడప పద్మ తెలిపారు. ప్రభుత్వం ఏర్పడ్డాక 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తామని చెప్పి ప్రజలకు వాటిని అందించడంలో ప్రభుత్వం విఫలమైందని,కేవలం గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించి రెండు మూడు నెలలు మాత్రమే లబ్ధిదారుల ఎకౌంట్లో 500 రూపాయల సబ్సిడీ వేసి చేతులు దులుపుకున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక పెన్షన్ల 4000 మరియు వికలాంగుల పెన్షన్లు 6000 పెంచుతామని మొదటి సంతకం పెట్టి నేటికీ అమలు కాకపోవడం వల్ల వృద్ధులు,వికలాంగులు, వితంతువులు,ఒంటరి మహిళలు వారి కళ్ళకు కాయలు కాసేటట్లుగా ఎదురుచూస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే మహిళలకు ఇచ్చిన మహాలక్ష్మి పథకంలోని గ్యాస్ సిలిండర్ సబ్సిడీ మరియు ప్రతి ఇంటి మహిళకు 2500 రూపాయలు మంజూరు చేయాలని ఆమె ప్రజా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మహిళలు నాయకురాలు బెల్లం బేబీ,రావిశెట్టి పద్మ, జయమ్మ,మాధవి,శాంతి,జమున ఆసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో విజిలెన్స్ దాడులు..

**- హోటళ్లపై ఆకస్మిక సోదాలు..**

**- 22 గ్యాస్ సిలిండర్లు సీజ్!**

సదాశివపేట : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్, సివిల్ సప్లై అధికారులు మంగళవారం మెరుపు దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాలకు వాడే (డొమెస్టిక్) గ్యాస్ సిలిండర్లను వ్యాపార అవసరాలకు వాడుతున్నారన్న సమాచారంతో పలు హోటళ్లు, బేకరీలు, స్వీట్ హోంలలో సోదాలు చేపట్టారు. 6 ఏ ఇ సి యాక్ట్ ప్రకారం 6 కేసులు నమోదు చేసి, 22 గ్యాస్ సిలిండర్లు సీజ్ చేశారు. గృహ అవసరాల కోసం ప్రభుత్వం కేటాయించే సిలిండర్లను వ్యాపారాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీటీసీఎస్ స్వరూప హెచ్చరించారు. సదాశివపేట పట్టణంలో గ్యాస్ కొరత ఏమీ లేదని, తగినంత స్టాక్ అందుబాటులో ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్‌మెంట్ బృందం సభ్యులు డి.ఎస్.పి వెంకటేశం, సిఐ పండరి, ఎస్సై సాంబశివ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల ఆపద్బాంధవులు:సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



తెలకపల్లి, మార్చి 24 ( విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అదేవిధంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి రైతుల పాలిట ఆపద్బాంధవులని తెలకపల్లి సర్పంచి కొమ్ము చంద్రశేఖర్ అన్నారు సర్పంచి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలోకి జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు రాష్ట్ర రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నిరంతరం రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని సర్పంచి కొమ్ము శేఖర్ తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నాయకత్వంలో తెలకపల్లి సింగిల్ విండో కార్యాలయానికి ఇటీవల ప్రతిష్ఠాత్మకమైన ఉత్తమ అవార్డు లభించిందని సర్పంచి శేఖర్ కొనియాడారు.

## పోతుగల్ గ్రామంలో సర్పంచ్ ప్రెస్ మీట్ -ఉపసర్పంచ్ ఆరోపణలు నిరాధారమని స్పష్టం

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపసర్పంచ్ తనపై కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదులు పూర్తిగా నిరాధారమని స్పష్టం చేశారు.గ్రామ ప్రజలకు నిజానిజాలు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాను ఒక దళిత మహిళ సర్పంచ్‌గా ఎన్నికై మూడు నెలలు మాత్రమే అయినప్పటికీ, మొదటి రోజు నుంచే తనపై అనవసర ఆరోపణలు చేస్తూ, మహిళ అనే గౌరవం లేకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.ఉపసర్పంచ్ కోల కృష్ణ తన అధికారాన్ని మించుకుని సర్పంచ్‌లా వ్యవహరిస్తూ, ప్రతి విషయంలో జోక్యం చేసుకుంటున్నారని తెలిపారు. మార్చి 10, 2026న గ్రామ అభివృద్ధి పనులపై జరిగిన సమావేశంలో కొంతమంది సభ్యులు కమిషన్ల గురించి మాట్లాడారని, తాను మాత్రం ఎలాంటి కమిషన్ లేకుండా పనులు జరగాలని స్పష్టం చేసినట్లు చెప్పారు. ఇదే కారణంగా తనపై కుట్రపూరితంగా ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.అలాగే మార్చి 11న గ్రామ రైతు వేదికలో నిర్వహించిన గ్రామ సభ అనంతరం, తన అనుమతి లేకుండా పంచాయతీ ఛాంబర్ తాళం తీసేందుకు ప్రయత్నించారని తెలిపారు.నిబంధనల ప్రకారం అనుమతి లేకుండా గది తెరవలేమని చెప్పినప్పటికీ, కొంతమంది వార్డు సభ్యులు అహంకారంగా ప్రవర్తించి అపార్థాలు సృష్టించారని ఆరోపించారు.ఈ సంఘటనల సమయంలో తన భర్తను కూడా అవమానించారని, దళిత మహిళగా తాను ఎదుర్కొన్న అవమానాలను ఎంతో ఓపికతో భరించానని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడం, ప్రజలకు సేవ చేయడం తన లక్ష్యమని, అభివృద్ధిని అడ్డుకునే విధంగా జరుగుతున్న చర్యలను ప్రజలు గమనించాలని కోరారు.చివరగా గ్రామ ప్రజలు తనకు అండగా నిలిచి, గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ముగిసిన మావోయిస్టుల శకం

***- లొంగిపోయిన మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పాపారావు***

***తొలితరం మావోయిస్టుగా పేరు -***

చర్ల, మార్చి 24 (విజన్ ఆంధ్ర): ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర చరిత్రలో మార్చి 24 మంగళవారం ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిపోనుంది. దశాబ్దాలుగా బస్తర్ అడవులను వణికించిన భయంకర నక్సలైట్ నాయకుడు, డీకేఎస్‌జెడ్‌సీ మెంబర్ పాపారావు అలియాస్ మంగు, తన పన్నెండు మంది సహచరులతో కలిసి లొంగిపోవాలని నిర్ణయించుకున్నారు, ఈ పరిణామంతో ఛత్తీస్‌గఢ్‌ను మావోయిస్టు రహిత రాష్ట్రం గా ప్రకటించే దిశగా అడుగులు చేరువైయ్యాయి.

ఎవరీ పాపారావు ? ఎందుకంత భయం

56 ఏళ్ల పాపారావు సుక్మా జిల్లాకు చెందినవాడు. మావోయిస్టు కేడర్‌లో అత్యంత కీలకమైన పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ ఇన్‌చార్జ్‌గా, సౌత్ సబ్-జోనల్ బ్యూరో సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.

గెరిల్లా యుద్ధతంత్రంలో దిట్ట బస్తర్ అడవుల్లోని ప్రతి అంగుళంపై పాపారావుకు పట్టు ఉంది. అందుకే అనేక పోలీసు ఎన్‌కౌంటర్ల నుండి ఆయన తృటిలో తప్పించుకోగలిగారు.ఇతని పై భారీ రివార్డు వుంది ప్రభుత్వం పాపారావు తలపై రూ. 25 లక్షల రివార్డు ప్రకటించింది.

ఎప్పుడూ ఏకే-47 రైఫిల్‌తో తిరిగే పాపారావు, ఇప్పుడు తన సహచరులతో కలిసి ఏకే-47లు, ఎస్ఎల్ఆర్ (ఎస్ ఎల్ ఆర్) వంటి అత్యాధునిక ఆయుధాలతో లొంగిపోవడానికి బీజాపూర్ చేరుకున్నారు.

మావోయిజం అంతమే లక్ష్యం -విజయ్ శర్మ

కవర్ధాలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ కీలక ప్రకటన చేశారు.

మంగళవారం ఛత్తీస్‌గఢ్‌లో సాయుధ మావోయిజం పూర్తిగా నిర్మూలించబడుతుందని. పాపారావు లొంగిపోవడంతో బస్తర్‌లో ఇకపై ఏ ప్రధాన మావోయిస్టు కేడర్ తుడుచుకుంటూ పోతుందని. రాష్ట్రంలో శాంతియుత వాతావరణానికి ఇది నాంది అని ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ అన్నారు,

పాపారావు దోర్లా తెగకు చెందిన వ్యక్తి.

ఈయన లొంగుబాటుతో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్ట్ నెట్‌వర్క్ పూర్తిగా విచ్ఛిన్నమైనట్లు భావిస్తున్నారు.

బీజాపూర్ జిల్లా కేంద్రంలో భారీ భద్రత నడుమ ఈ లొంగుబాటు ప్రక్రియ కొనసాగుతోంది. మరి కొద్ది రోజుల్లో దశాబ్దాల రక్తం మరియు హింస తర్వాత, బస్తర్ అడవులు ఇప్పుడు తుపాకుల మోత లేని సరికొత్త ఉదయాన్ని చూడబోతున్నాయి.

# రామాపురంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం



నడిగూడెం, మార్చి 24 (విజన్ ఆంధ్ర) :మండల పరిధిలోని రామాపురం గ్రామంలో ఉచిత గాలికుంటు (లంపీ స్కిన్) వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన ఆవులు,గేదెలకు టీకాలు వేశారు. కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి మరియు పశు సంవర్ధక వైద్యాధికారి బి. శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పశువుల సంరక్షణపై అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. మొత్తం 11 మంది రైతులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా. బి. అకిల, సిరిపురం పశువైద్యాధికారి డా. ఎం. రమీకుమార్, పశు వైద్య సిబ్బంది కరుణాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, రమణమ్మ, మహేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలతో యువత భవిష్యత్తు చిత్తు

## మాదకద్రవ్యాలతో యువత భవిష్యత్తు చిత్తు

## -- ఈగల్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన....



కారేపల్లి,మార్చి 24(విజన్ ఆంధ్ర) : మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని,మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని తెలంగాణ ఈగల్ ఫోర్స్ టీమ్ స్పెషల్ డీఎస్పీ కే నర్సింగ్ రావు అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం డ్రగ్స్ నివారణపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్కి అలవాటుపడుతు న్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. విద్యార్థి దశ నుంచే డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,విద్యార్థులు తమ శక్తిని క్రీడలు,విద్య ఇతర నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు మళ్లించుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని,యువత భవిష్యత్తును కాపాడటమే పోలీస్ శాఖ,ఈగల్ టీమ్ ప్రధాన లక్ష్యమని అన్నారు. డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారాన్ని తెలపాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సీఐ నూనావత్ సాగర్,ఎక్సైజ్ సీఐ ప్రశాంతి,తాసీల్దార్ రమేష్,ఎంపీడీఓ శ్రీనివారావు,ఎంఈఓ జయరాజు,సర్పంచ్ మేదరి టోనీ,ఎస్ఐ గోపి, ఏఎన్ఎంలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి: జిట్ట నగేష్



చిట్యాల మార్చ్ 24(విజన్ ఆంద్ర) ; మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనం మున్సిపల్ కార్మికులకు అందించాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జరిపే చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెలుతున్న కార్మికుల డి.సి.యం ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ సభ్యులు పాల లక్ష్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేడి శోభ,జనపాల జ్యోతి,యమున, అండాలు, ధనలక్ష్మి,వరమ్మ, కిషన్, శేఖర్,రమణ, నరేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పేరుతో నియోజకవర్గం ఏర్పాటు చేయాలి





కారేపల్లి,మార్చి 24(విజన్ ఆంధ్ర) : దేశంలో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడానికి(2029) కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో సింగరేణి మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తూ సింగరేణి పేరుతో నియోజకవర్గం ఏర్పాటు చేయాలనీ సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి అన్నారు. సింగరేణి ఈ పదం తెలియని వారు భారతదేశంలోనే బహుశా ఉండకపోవచ్చు ఎందుకంటే సింగరేణి గ్రామం సమీపంలో మొట్టమొదటగా బొగ్గు బయటపడగా,సింగరేణి గ్రామం పేరునే తన సంస్థకు పెట్టుకున్న సింగరేణి కాలరీస్ సంస్థ దేశవ్యాప్తంగా బొగ్గును వెలికితీస్తుండడంతో ఈ గ్రామం పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోతుంది. అలాంటి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న సింగరేణి సంస్థకు పుట్టినిల్లు అయిన సింగరేణి గ్రామాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తూ సింగరేణి గ్రామం పేరుతోనే నియోజకవర్గం ఏర్పాటు చేయాలని గత నాలుగు దశాబ్దాల ప్రజల కలను ప్రస్తుత పాలకులు నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 శాసనసభ రెండు లోక్ సభ నియోజకవర్గాలు ఉండగా,నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఖమ్మం జిల్లాకు మరో రెండు నియోజకవర్గాలు వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి పేరుతో శాసనసభ నియోజకవర్గాన్ని సింగరేణి మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి. సింగరేణి కామేపల్లి రఘునాధపాలెం మూడు మండలాలతో కలిపి లేదా సింగరేణి కామేపల్లి ఏన్కూరు ఈ మూడు మండలాలను కలిపి సింగరేణి కేంద్రంగా నియోజకవర్గాన్ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత అభివృద్ధితోపాటు ఎంతో చారిత్రక నేపద్యం ఉన్న సింగరేణి గ్రామానికి సముచిత న్యాయం చేసినట్లు అవుతుంది. అంతేగాక సింగరేణి అనే పేరు బొగ్గుగనుల సంస్థ పేరు మాత్రమే అని భావిస్తున్న ప్రజలకు కూడా సింగరేణి అనే పేరుతో ఒక గ్రామం ఉందని,ఆ పేరునే బొగ్గు గనుల సంస్థకు నామకరణం చేశారనే విషయం దేశవ్యాప్తంగా చాటి చెప్పినట్లు అవుతుంది. అలాగే సింగరేణి నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు మండలంలోని ప్రజాప్రతినిధులు జిల్లాలోని ఎమ్మెల్యేలు మంత్రులు కూడా సహకరిస్తే సింగరేణి నియోజకవర్గం ఏర్పడడం అంత

# ఛత్తీస్‌గఢ్‌లో ముగిసిన మావోయిస్టుల శకం

**- లొంగిపోయిన మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పాపారావు**

**- తొలితరం మావోయిస్టుగా పేరు**



చర్ల, మార్చి 24 (విజన్ ఆంధ్ర): ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర చరిత్రలో మార్చి 24 మంగళవారం ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిపోనుంది. దశాబ్దాలుగా బస్తర్ అడవులను వణికించిన భయంకర నక్సలైట్ నాయకుడు, డీకేఎస్‌జెడ్‌సీ మెంబర్ పాపారావు అలియాస్ మంగు, తన పన్నెండు మంది సహచరులతో కలిసి లొంగిపోవాలని నిర్ణయించుకున్నారు, ఈ పరిణామంతో ఛత్తీస్‌గఢ్‌ను మావోయిస్టు రహిత రాష్ట్రం గా ప్రకటించే దిశగా అడుగులు చేరువైయ్యాయి.

**ఎవరీ పాపారావు ? ఎందుకంత భయం**

56 ఏళ్ల పాపారావు సుక్మా జిల్లాకు చెందినవాడు. మావోయిస్టు కేడర్‌లో అత్యంత కీలకమైన పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ ఇన్‌చార్జ్‌గా, సౌత్ సబ్-జోనల్ బ్యూరో సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ?గెరిల్లా యుద్ధతంత్రంలో దిట్ట బస్తర్ అడవుల్లోని ప్రతి అంగుళంపై పాపారావుకు పట్టు ఉంది. అందుకే అనేక పోలీసు ఎన్‌కౌంటర్ల నుండి ఆయన తృటిలో తప్పించుకోగలిగారు. ఇతని పై

భారీ రివార్డు వుంది ప్రభుత్వం పాపారావు తలపై రూ. 25 లక్షల రివార్డు ప్రకటించింది.

ఎప్పుడూ ఏకే-47 రైఫిల్‌తో తిరిగే పాపారావు, ఇప్పుడు తన సహచరులతో కలిసి ఏకే-47లు, ఎస్ఎల్ఆర్ (ఎస్ ఎల్ ఆర్) వంటి అత్యాధునిక ఆయుధాలతో లొంగిపోవడానికి బీజాపూర్ చేరుకున్నారు.

**మావోయిజం అంతమే లక్ష్యం**

విజయ్ శర్మ కవర్ధాలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ కీలక ప్రకటన చేశారు.

మంగళవారం ఛత్తీస్‌గఢ్‌లో సాయుధ మావోయిజం పూర్తిగా నిర్మూలించబడుతుందని. పాపారావు లొంగిపోవడంతో బస్తర్‌లో ఇకపై ఏ ప్రధాన మావోయిస్టు కేడర్ తుడుచుకుంటూ పోతుందని. రాష్ట్రంలో శాంతియుత వాతావరణానికి ఇది నాంది అని ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ అన్నారు,

పాపారావు డోర్లా తెగకు చెందిన వ్యక్తి.

ఈయన లొంగుబాటుతో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్ట్ నెట్‌వర్క్ పూర్తిగా విచ్ఛిన్నమైనట్లు భావిస్తున్నారు. బీజాపూర్ జిల్లా కేంద్రంలో భారీ భద్రత నడుమ ఈ లొంగుబాటు ప్రక్రియ కొనసాగుతోంది. మరి కొద్ది రోజుల్లో దశాబ్దాల రక్తం మరియు హింస తర్వాత, బస్తర్ అడవులు ఇప్పుడు తుపాకుల మోత లేని సరికొత్త ఉదయాన్ని చూడబోతున్నాయి.

## పాఠశాలను తనిఖీ చేసిన ప్రత్యేకాధికారి



ముధోల్ :మార్చ్ 24:విజన్ ఆంధ్ర ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను మంగళవారం ప్రత్యేక అధికారి నరసింహ మూర్తి తనిఖీలు చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న భోజనం స్వయంగా పరిశీలించారు. స్టోర్ గదిలో బియ్యం, పప్పులు తదితర సామాగ్రిని వివరాలను పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిస్టర్ లను పరి శీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న మెనూ ప్రకారంగా భోజనాన్ని అందజేయాలని అన్నారు. విద్యార్థుల భోజన గదిలో పరిశీ లించి పలు వివరాలను ఉపాధ్యాయులకు సూచించారుఈయన వెంట ఎంపీడీవో చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ అశోక్ తోపాటు తదితరులున్నారు.

## వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



చిట్యాల మార్చ్ 24(విజన్ ఆంధ్ర); తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాక్ డ్రిల్లింగ్ యూనియన్ సభ్యులు అన్నారు.చిట్యాల పట్టణంలో మంగళవారం నాడు రాక్ డ్రిల్లింగ్ యూనియన్ రాష్ట్ర స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ వడ్డెర కులానికి చెందిన ప్రజలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు.శ్రమదోపిడి జరుగుతుందని కష్టానికి తగిన కూలి దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,హైదరాబాదులో ఇండ్ల స్థలాల కేటాయించాలని డిమాండ్ చేశారు. రోజువారి కూలీ రేట్లు పెంచుతూ యూనియన్ కీలక నిర్ణయాలు తీసుకుంది రోజువారి ఎంగేజ్ వేతనము రూ.7500,ఒక ఫీట్ కు రూ.45,బోరు బండి మొరం రూ. 100, రాయి రూ.130 చొప్పున నిర్ణయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివరాత్రి వెంకటేష్, రూపని రాజా,విజయ్ కుమార్, వరికుప్పల వెంకటేష్,మనోజ్ శ్రీరామ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్



ముధోల్ :మార్చ్ 24:విజన్ ఆంధ్ర : వేసవిలో బాటసారులు, ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఎంతో ఉ పయోగపడుతుందని సర్పంచ్ షబానాబేగం ఎజాజ్ ఉద్దీన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ లోని బస్టాండ్ వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పక్షుల దాహార్తిని తీర్చడానికి మేత తొట్టి తో పాటు త్రాగునీటి కుండను చెట్టుకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్, ఈఓ అన్వర్ అలీ, వార్డ్ సభ్యులు మహ్మద్ అబ్దుల్ ఖలీక్, నర్మదా గంగాధర్, రేణుక సాయినాథ్, నాయకులు షకీల్, అనీష్, తదితరులు పాల్గొన్నారు.

# విధులకన్నా సొంత పనులకే మక్కువ

### పంచాయతీ కార్యదర్శి 'డుమ్మా'

గరిడేపల్లి మార్చి 24 విజన్ ఆంధ్ర : గరిడేపల్లి మండల కేంద్రంలోని పొనుగోడు పంచాయతీలో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీ ఉదయం హాజరు.. మధ్యాహ్నం మాయం

అధికారుల పర్యవేక్షణ కరువుపై గ్రామస్థుల ఆగ్రహం

మండల పరిధిలోని పొనుగోడు గ్రామపంచాయతీ

ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, గ్రామ సమస్యలను పరిష్కరించాల్సిన పంచాయతీ కార్యదర్శులు విధులకు గండి కొడుతున్నారు. మండలంలోని పొనుగోడు గ్రామ పంచాయతీ కార్యదర్శి తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కార్యాలయానికి రావడం, హాజరు వేయడం, ఆపై మాయమవ్వడం ఇక్కడ నిత్యకృత్యంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఫేస్ రికగ్నిషన్ వరకే పరిమితం..

ప్రభుత్వం పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన 'ఫేస్ రికగ్నిషన్' అటెండెన్స్‌ను సదరు కార్యదర్శి తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఉదయం కార్యాలయానికి వచ్చి మొక్కుబడిగా హాజరు నమోదు చేసి, మధ్యాహ్నం 2:30 గంటల తర్వాత కార్యాలయం వైపు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. అత్యవసర పనుల కోసం మధ్యాహ్నం పూట పంచాయతీకి వెళ్లే సామాన్య ప్రజలకు కార్యదర్శి కుర్చీ ఖాళీగా దర్శనమిస్తోంది.



సమాధానం అడిగితే సాకులు..

ఎవరైనా ఫోన్ చేసి నిలదీస్తే, "కలెక్టర్ ఆఫీసులో ఉన్నాను" లేదా "ఎంపీడీఓ ఆఫీసులో పని ఉంది'' అంటూ కార్యదర్శి బుకాయిస్తున్నట్లు తెలుస్తోంది. నిత్యం ఇతర ఆఫీసుల్లోనే పనులు ఉంటే, మరి గ్రామ పంచాయతీ పనులు ఎవరు చూస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఆఫీసు పని పేరుతో తన వ్యక్తిగత పనులను చక్కబెట్టుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

అధికారుల మౌనం.. కార్యదర్శి ధీమా?

పై అధికారులు ఈ విషయాలను పట్టించుకోకపోవడం వల్లే సదరు కార్యదర్శి ఇంతలా బరితెగిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "ఎవరు ఏం చేస్తారులే" అన్న ధీమాతోనే విధులకు డుమ్మా కొడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# బాచుపల్లి భూవివాదం మళ్లీ ముదురుతోంది

**- 278 మందికి నోటీసులు, బాధితుల ఆందోళన**

**- హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కలెక్టర్ చర్యలు**

**- న్యాయం చేయాలంటూ ఎమ్మార్వో కార్యాలయం వద్ద సామూహిక వినతి**

బాచుపల్లి, మార్చి 24 (విజన్ ఆంధ్ర): బాచుపల్లి ప్రాంతంలో భూవివాదం మరోసారి తీవ్రరూపం దాల్చుతోంది. జిపిఆర్ లేఔట్, లెజెండ్ కాలనీ, మెయిన్ రోడ్ పరిధిలోని సర్వే నంబర్లు 15, 41, 83, 133, 135, 136, 336, 337, 511లకు చెందిన అపార్ట్‌మెంట్లు, ప్లాట్ల యజమానులకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఏకంగా 278 మందికి నోటీసులు జారీ కావడం స్థానికంగా కలకలం రేపుతోంది. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించగా, బాధితులు మాత్రం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సర్వే నంబర్ 83లో అసలు అర్హులైన లబ్ధిదారులకు అసైన్డ్ భూములు అందకుండా ప్రస్తుత పరిస్థితి నెలకొనడం అధికారుల నిర్లక్ష్యమేనని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఈ అంశం కోర్టులో విచారణలో ఉండగా, సాధారణ ప్రజలపై నోటీసుల మోపడం అన్యాయమని బాధితులు మండిపడుతున్నారు. సంవత్సరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న తమపై అకస్మాత్తుగా చర్యలు తీసుకోవడం వల్ల అనిశ్చితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ హక్కుల పరిరక్షణ కోసం బాధితులు ప్రభుత్వాన్ని ఆశ్రయించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఎమ్మార్వో, ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌లకు వినతి పత్రాలు సమర్పిస్తూ సమస్యను వివరించేందుకు సామూహికంగా ముందుకు రావాలని నిర్ణయించారు. ఈ మేరకు మార్చి 26, 2026 (గురువారం) ఉదయం 11:00 గంటలకు బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున సమావేశమై వినతి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బాధితులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలపాలని నిజాంపేట్ సర్కిల్‌కు చెందిన స్థానిక మాజీ బీజేపీ నాయకుడు, సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ టీం నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

ప్రజల్లో ఆందోళన, అధికారులపై ప్రశ్నలు

ఈ పరిణామంతో ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. హైకోర్టు ఆదేశాల అమలులో భాగంగా తీసుకుంటున్న చర్యలపై పారదర్శకత లేకపోవడం, అసలు బాధితులను గుర్తించడంలో విఫలం కావడం వంటి అంశాలపై ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ భూవివాదంపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో, బాధితులకు న్యాయం జరుగుతుందో అనే అంశంపై స్థానికంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# అగ్రహారం జేఎన్టీయూ కళాశాలలో షహీద్ దివస్ సందర్భంగా పోటీలు

వేములవాడ ఆర్ సి మార్చి 24 (విజన్ ఆంధ్ర) మై భారత్ ఆధ్వర్యంలో అగ్రహారం జేఎన్టీయూ కళాశాలలో షహీద్ దివస్ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఎలక్ట్రిషన్ మరియు ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మనం స్వేచ్ఛా వాయువులను పీలుస్తూ ఎలాంటి భయాలు లేకుండా జీవిస్తున్నామంటే దానికి కారణం దేశం కోసం ప్రాణాలను అర్పించిన వీరుల త్యాగాలేనని తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి 23న షహీద్ దివస్‌ను జరుపుకుంటూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. 1931 మార్చి 23న లాహోర్ సెంట్రల్ జైలులో బ్రిటిష్ పాలకులు భగత్ సింగ్, శివరామ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్ థాపర్‌లను ఉరితీశారని, అప్పటికి వారు కేవలం 23–24 సంవత్సరాల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించారని వివరించారు. వారి త్యాగం



యువతకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్ వాలంటీర్ గంగిపల్లి స్వామి కుమార్, అధ్యాపకులు శ్రావణ్, రాజేష్, పూసల సంతోష్, రజినీకాంత్, జెస్సు, అజీస్ తదితరులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



నేరేడుచర్ల మార్చ్ 24 విజన్ ఆంధ్ర : నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన చెన్నబోయిన గోపయ్య(37) మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో దిర్శించర్ల గ్రామ శివారులో గల తన బావమరిది మోదాల సాయికి చెందిన వరి పొలంను కోపించే క్రమంలో బోరు మోటర్ కు ఉన్న కరెంటు వైర్ ను పక్కకు తీస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి గోపయ్య అక్కడికక్కడే మరణించినాడని మృతుని భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది, మృతునికి ఒక కూతురు, ఒక కొడుకు కలరని నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు

## జాతీయ సదస్సులో ప్రతిభ కనపరిచిన భాను కిరణ్



సంస్థాన్ నారాయణపురం మార్చ్ 24 విజన్ ఆంధ్ర : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన డాక్టర్ శికిలమెట్ల భాను కిరణ్ జాతీయ స్థాయి వైద్య సదస్సులో మెరిశారు. ఏపీలోని కాటూరి మెడికల్ కళాశాలలో నిర్వహించిన నేషనల్ కాన్ఫరెన్స్‌లో, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం నుండి ఆమె చేసిన పోస్టర్ ప్రెజెంటేషన్‌కు ద్వితీయ బహుమతి లభించింది. ప్రస్తుతం ఆమె ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో పీజీ చదువుతున్నారు. కళాశాలకు కీర్తి తెచ్చినందుకు గాను ప్రిన్సిపల్ డాక్టర్ ఆలపాటి ఏడుకొండలరావు, అధ్యాపకులు ఆమెను అభినందించారు. తన కుమార్తె సాధించిన విజయం పట్ల తండ్రి వెంకటేశ్వర్లు, తల్లి విజయ హర్షం వ్యక్తం చేశారు.

## టిజి సెట్‌లో ఉత్తీర్ణత సాధించిన వాగ్దేవి విద్యార్థులు



మల్హార్, మార్చి 24 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని వాగ్దేవి విద్యాలయంలోని నలుగురు విద్యార్థులు టిజి సెట్ 2026 – 27 గురుకుల పాఠశాల ప్రవేశానికి నిర్వహించిన పరిక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి తమ సత్తాను చాటారు. మంగళవారం వెలువడిన టిజి సెట్ గురుకుల ఫలితాలలో బూడిద రీశ్వంత్ తండ్రి రాకేష్, గొల్లపల్లి కృషికువర్ధన్ తండ్రి : రమేష్, ఇందారపు అగస్త్య తండ్రి :అడవిరాజు, వొళ్ళలా ప్రశాంజిత్ తండ్రి :ప్రభాకర్ అనే నలుగురు విద్యార్థులకు పాఠ కరస్పాండెంట్స్ బూడిడి సదానందం, కొలిపాక రాజుకుమార్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శివ పార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భీమ్ భరత్

షాబాద్,మార్చి 24 (విజన్ ఆంధ్ర) : షాబాద్ మండలం కొమరబండ గ్రామం లోని శ్రీ శ్రీ బుగ్గ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పండుగను పురస్కరించుకొని శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ జాతరను ఘనంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ మహోత్స వంలో ముఖ్య అతిథిగా చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆ పరమశివుడి అనుగ్రహంతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య,పోతుగల్ సర్పంచ్ నర్సింలు,షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్,బర్ల యాదయ్య,బందయ్య,వెంకటయ్య,నరేడ్ల గూడ మాజీ సర్పంచ్ ముక్కు రవి కుమార్,బర్క వెంకటయ్య,వెంకట్ రెడ్డి,మద్దూరి మల్లేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్,బలరాజ్,మన్మర్రి సత్యం,అంతరం మాజీ సర్పంచ్ బుచ్చయ్య,ఎర్రవెల్లి నరసింహ,ఆలయ చైర్మన్ వెంకటయ్య వైస్ చైర్మన్ మాధవ రెడ్డి,గ్రామ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్,అవుసుల రాణి , సత్య నారాయణ,నర్సింలు, బుగ్గయ్య,



చెన్నయ్య , బుచ్చయ్య, సత్తయ్య, ఆయా ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ క్షయ దినోత్సవంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ నర్సింగ రావు

గద్వాల మార్చి 24(విజన్ ఆంధ్ర) : ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా టీబి ముక్త్ భారత్ అభియాన్ సెకండ్ ఫేస్ 2.వ కార్యక్రమాన్ని జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ నర్సింగ్ రావు చేతుల మీదుగా మంగళవారం ఎం సి. హెచ్. సెంటర్లో ప్రారంభించడం జరిగినది. జిల్లా వైద్యాధికారి డాక్టర్ జె.సంధ్య కిరణ్ మై, డాక్టర్ జి.రాజు టీబి ప్రోగ్రామ్ ఆఫీసర్ సమక్షంలో నిర్వహించడం జరిగినది.

టీబి ముక్త్ భారత్ అభియాన్ 2.0 ముఖ్య ఉద్దేశం:

జోగులాంబ గద్వాల జిల్లాలో టీబీ హై రిస్క్ గ్రామాలు 50 గుర్తించడం జరిగినది. హై రిస్క్ విలేజ్లో (గ్రామాల్లో)

14 సంవత్సరాలు పైబడి ఉన్న వారిని,బిపి, షుగర్ పేషంట్లు,పొగాకు, మద్యపానం సేవించే వారిని గుర్తించి,టీబి పేషెంట్ కాంటాక్ట్స్,టీబీ లక్షణాలు ఉన్నవారు,దీర్ఘకాలిక వ్యాధులు కలిగి ఉన్నవారు, వ్యాధి నిరోధక శక్తి లోపించినవారు,హెచ్.ఐ.వి పేషెంట్లు,ఇతర హైరిస్క్ గ్రూప్స వాళ్ళని గుర్తించి వారందరినీ ఛాతి ఎక్స్-రే, గల్ల పరీక్ష చేయించి



పాజిటివ్ వాళ్లను గుర్తించి టిబి ట్రీట్మెంట్ ఇవ్వడం తో పాటు నిక్షయి పోషణ్ యోజన స్కీం లో భాగంగా ప్రతి నెల 1000 రూపాయలు వారి బ్యాంక్ అకౌంట్ లో జమ చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ అభినేష్, డాక్టర్ శరత్ , డాక్టర్ హర్ష, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి,ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, శివన్న ,అర్బన్ సూపర్వైజర్లు, టిబి ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాదిక్, గురు బసయ్య, విజయి, కిరన్, అనిల్, వెంకటేష్, వరలక్ష్మి,డిపిఎచ్ఎన్ఓ, ఏ.ఎన్.ఎంలు, ఆశలు పాల్గొనడం జరిగినది.

## కూచనపల్లి,మాలపల్లె మధ్య ఎల్లమ్మ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 24 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని కూచనపల్లి గ్రామం నుశీడి మాలపల్లి గ్రామానికి వెళ్లే వాగులో బ్రిడ్జి నిర్మాణం చేసి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కింద ఉన్న అంకుస్ గండి వాగులో బ్రిడ్జి లేక పోవడం వలన హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కింద ఉన్న వ్యవసాయ భూములకు రైతులు వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చిన్న వర్షం వచ్చిన వాగులో నీరు ప్రవాహం వలన వాగు దాటాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం చిన్న చిన్న వాహనాలు పోవలంటే పోలేని పరిస్థితిలు ఉన్నాయని,అనేక సార్లు ప్రభుత్వనికి రైతులు విన్న వించిన పట్టించుకోలేదన్నారు. కనీసం ఇప్పటికైన స్థానిక మంత్రి పొన్నశీ ప్రభాకర్ పట్టించుకోని వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రైతుల ఇబ్బందులు తొలగించాలనీ కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య,



అయిలేని మల్లికార్జున్ రెడ్డి,సీనియర్ నాయకులు అయిలేని గాల్ రెడ్డి, మేకల వికాస్ యాదవ్, యాస శ్రీనివాస్,రైతులు గికూరు తిరుపతి,నర్సయ్య, బంక రాజు, బండి చంద్రం, గుళ్ళ సారయ్య, సతీష్, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కురవి ,మార్చి 24,మేజర్ న్యూస్ (విజన్ ఆంధ్ర ): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని కిచెన్ షెడ్ , డైనింగ్ హాల్, టాయిలెట్స్ తరగతి గదులు పరిసరాలను పరిశీలించారు. విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిరోజు అందించే ఆహారంలో నాణ్యత,ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, షెడ్యూలు ప్రకారం పిల్లలకు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలని, పాఠశాల ఆవరణంలోని పెండింగ్ లో ఉన్న టాయిలెట్, కిచెన్ షెడ్, వివిధ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు అందిస్తున్న సేవలను కలెక్టర్ పరిశీలించారు. పరిధిలోని సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు సీజనల్ వ్యాధుల ప్రబలకుండా షెడ్యూల్ ప్రకారం నిర్వహించవలసిన ఆరోగ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, అందుకు కావాల్సిన మందులను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. వేసవికాలం నేపథ్యంలో తగిన ఏర్పాట్లను చేయాలని ప్రజలకు వేసవి తీవ్రత ఆరోగ్య స్థితిగతులపై అవగాహన కల్పించాలన్నారు. మండల పరిధిలో ఉన్నటువంటి వసతి గృహాలు పాఠశాలలలో వైద్య పరీక్షలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించి అట్టి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పాఠశాల, వైద్యశాల తదితర ప్రదేశాలలో నిత్యం పరిశుభ్రంగా ఉంచుకొని సానిటేషన్ నిర్వహించాలని సూచించారు. మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో మంజూరు అయిన పద్దెనిమిది ఇందిరమ్మ ఇండ్ల లో ఇప్పటివరకు పది స్లాబ్ లెవల్, జగ్గయ్య తండా లో పదిహేను మంజూరు కాగా అందులో తొమ్మిది స్లాబ్ లెవెల్ పూర్తి అయ్యాయని మిగతా ఇంటి నిర్మాణం కోసం సంబంధిత అసిస్టెంట్



ఇంజనీర్స్ పంచాయతీరాజ్ రెవెన్యూ సిబ్బంది లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని, పూర్తిచేసిన లెవెల్ వరకు ఆన్లైన్ ద్వారా నమోదు చేసి డబ్బులు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలని సాధ్యమైనంత త్వరగా వారికి ఇండ్ల నిర్మాణానికి సహకరించి, మెటీరియల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వసతి గృహాలు, విద్యాసంస్థలను ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేసి కామన్ డైట్ మెనూ, విద్య ఆరోగ్యం సానిటేషన్ తదితర అంశాలపై దృష్టి పెట్టి ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హనుమ నాయక్, కురవి తహసిల్దార్ విజయ, ఎంపీడీవో కె.వీరబాబు, మండల విద్యాశాఖ అధికారి బాలోజీ తదితరులు పాల్గొన్నారు.




# అర్ధరాత్రి విద్యార్థి నేతల అరెస్ట్

మందమర్రి,మార్చి 24(విజన్ ఆంధ్ర) : ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ వి పిలుపునిచ్చిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు అర్ధరాత్రి విద్యార్థి నేతలను ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారు. బిఆర్ఎస్ వి జిల్లా అధ్యక్షులు బడికెల శ్రావణ్, నాయకులు మహేష్, శివకుమార్, దినేష్‌లను పోలీసులు అర్ధరాత్రి 12 గంటలకు అదుపులోకి తీసుకుని మండల కేంద్రం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులను విద్యకు దూరం చేస్తోందని మండిపడ్డారు. బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 8% నిధులు కేటాయించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని, వెంటనే నిధులు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# మొక్కజొన్న పంట రకము 335719 ప్రదర్శన



అలంపూర్ మార్చి 24 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం లోని తొత్తినేని దొడ్డి గ్రామములో పయనీర్ కంపెనీ మొక్కజొన్న పంట రకము 335719 ప్రదర్శన నిర్వహించారు. గ్రామ సర్పంచ్, రైతు ఎద్దుల రాముడు పొలములో దాదాపు 200 మంది రైతులతో సమావేశము జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు వేసుకొని అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. అనంతరం రైతు, గ్రామ సర్పంచ్ ఎద్దుల రాముడుకి మేమంటో ఇచ్చి సత్కరించారు. ఇట్టి రైతు సమావేశంలో పయనీర్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ వినయ్ కుమార్, డిస్ట్రిబ్యూటర్ వెంకటేశ్వర్ రెడ్డి శాంతినగర్, మాజీ ఎంపిటిసి ఉమేష్ గౌడ, మాజీ సర్పంచ్ శివకుమార్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ బి హుస్సేన్, సింధనూర్ గ్రామం ఉప సర్పంచ్ సి గోపాల్, రైతులు పాల్గొన్నారు.

# చౌటకూర్ మండలంలో అక్రమ ఇసుక తరలిక: 40 టన్నులు సీజ్

చౌటకూర్ మార్చి 24( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండలం పరిధిలోని గ్రామాల ప్రజలకు వెండికోల్, చౌటకూరు గ్రామాల్లో మాంజీరా నది నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అధికారులు సీజ్ చేసి స్వాధీనం పరిచుకున్నారు. వెండికోల్ వద్ద 20 టన్నుల ఇసుకను ఉదయం 10:30 గంటలకు, చౌటకూరులో 20 టన్నుల ఇసుకను ఉదయం 3:00 గంటలకు స్వాధీనం పరిచుకున్నారు. పైన పేర్కొన్న ఇసుకను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏప్రిల్ 1, 2026 తేదీన నిర్ణయించిన సమయంలో వేలంపాటు నిర్వహించనున్నారు.
ఈ సందర్భంగా ఆసక్తి చూపే వ్యక్తులు చౌటకూరు తాసిల్దార్ కార్యాలయంలో జమ (డిపాజిట్) చేయాలి. డిమాండ్ డంప్స్‌ను వేలంపాటు ఒక రోజు ముందు అయిన మార్చి 31, 2026లోపు కార్యాలయంలో సమర్పించినవారే వేలంపాటులో పాల్గొనే అర్హత పొందుతారు. అర్హులైనవారు నిర్దేశిత తేదీ, సమయంలో హాజరు కావచ్చు. గమనిక: వేలంపాటులో ఇసుకను పొందినవారు ఆ రోజు డిడి రూపంలో రుసుము చెల్లించాలి. పాల్గొనేందుకు డిపాజిట్ చేసిన రూ.5,000 డిడి తిరిగి ఇవ్వబడదు.

# పర్యావరణానికి అంతరాయం అడవుల చెట్ల నరికివేత ఆపాలి

చౌటకూర్ మార్చి 24( విజన్ ఆంధ్ర) :- ఉమ్మడి పుల్కల్ మండలంలోని వివిధ గ్రామాలలోని జోరుగా కట్టెదంతా దట్టమైన అటవీ ప్రాంతంగా పేరొందిన. చౌటకూర్ మండలం గ్రామం లో అడవులు రోజురోజుకు ఆనవాళ్లు కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు మొక్కల పెంపకం అడవుల అభివృద్ధి లక్ష్యంగా హరితహారం చేపడుతుంటే మరోవైపు విలువైన ఆర్డర్ సంపదను స్మగ్లర్లు కొల్లగొడుతున్నారు. అటవీ శాఖ సహాయ సిద్ధమైన అడవుల రక్షణలో శ్రద్ధచూపకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో జీవరాశికి గాలి నీరు నేల ఓజోన్ భూ జీవరాశిపై పర్యావరణానికి ముప్పు వాటిల్లడమే కాకుండా అభయహారాన్ని మైదానాలుగా మారే అవకాశం లేకపోలేదు. గ్రామాల్లో ప్రధాన రహదారిని అనుకున్న చెట్లను యదేచ్ఛగా నరికివేసి కొంతకాలంగా రవాణా చేస్తున్న రెవెన్యూ ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ కూర్చున్నారు....... రహదారి పక్కన ఉన్న బంధలో రహదారి పక్కనే ఉన్న తుమ్మ నీలగిరి రకరకాల చెట్లను అక్రమంగా నరికివేసి పట్టపగలు రవణ చేశారు. గవర్నమెంట్ ప్రభుత్వ స్థలాలలో చెట్లను తీయాలన్నా ముందుగా వాళ్లా చట్టం ప్రకారం రెవెన్యూ శాఖ అనుమతులు. చెరువుల్లో స్థలంలో గ్రామకాంతలో ఉన్న వృక్ష సంపదను తరలిస్తున్న రెవెన్యూ పంచాయతీ ఆర్ ఎన్ వి ఆర్డర్ శాఖ అధికారులు ఎవరూ అభ్యంతరం చెప్పకుండా అక్రమాలకు కొమ్ము కాయడం వెనుక కాసులు చేతులు మారడమే కారణమని ఆరోపణలు వెలివేస్తున్నాయి. తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు తీరును ప్రజలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారు.



# ప్రజావాణిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై రీ ఎంక్వయిరీకి డిమాండ్ కౌన్సిలర్ మధు

బెల్లంపల్లి మార్చి 24 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై అసంతృప్తి వ్యక్తమైంది. ఎమ్మార్వో కార్యాలయంలో 14వ వార్డు కౌన్సిలర్ ఆసాది మధు పేద కుటుంబాల తరఫున తాహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.
గత 20 సంవత్సరాలుగా పేదరికంలో జీవిస్తున్న నిజమైన అర్హులను సరైన ఎంక్వయిరీ లేకుండానే అనర్హుల జాబితాలో చేర్చినట్లు ఆయన ఆరోపించారు. మోకన్నెపల్లి రేణుకాదేవి, కళ్ళేపల్లి స్వప్న, నీలం లత, రామగిరి సత్తమ్మ, వంగ రాజేశ్వరి వంటి మహిళలను ప్రజావాణికి తీసుకువచ్చి, వీరే నిజమైన లబ్ధిదారులని తెలిపారు.
వీరిని ఏ ప్రమాణాల ఆధారంగా అనర్హులుగా ప్రకటించారో స్పష్టత ఇవ్వాలని అధికారులను ప్రశ్నించారు. బెల్లంపల్లి పట్టణంలోని పేద కుటుంబాలందరికీ పారదర్శకంగా రీ ఎంక్వయిరీ నిర్వహించి,




ఎటువంటి లక్కీ డ్రా విధానం లేకుండా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని ఎమ్మార్వోను డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా అధికారులు సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చినట్లు సమాచారం.

# నిజమైన భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు

## కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

మల్హర్, మార్చి 24 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఓసిపి బ్లాక్ 01 కు 500 మిట్లర్ల డేంజర్ జోన్లో ఉన్న నివాస గృహాల సేకరణలో బాగంగా చేస్తున్న సర్వేతో నిర్వాసితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్నారు. మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో డేంజర్ జోన్ గృహాల సర్వే చేస్తున్న జాబితా పై తహసీల్దార్ తో మాట్లాడారు. సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓసిపి బ్లాక్ 01 లో ఇండ్లు కోల్పోతున్న నిజమైన భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా రీ సర్వే చేసి న్యాయం చేయాలని తహసీల్దార్ కె రవి కుమార్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు భూ నిర్వాసితులు ప్రస్తుతం డేంజర్ జోన్లో చేపట్టిన సర్వే జాబితాలో తమ పేరు రాలేదని తాము ఎన్నో ఏళ్లుగా ఇక్కడే జీవనం సాగిస్తున్నామని ఏపి జెన్కో నంబర్ సైతం ఉన్నదని 2022 లో ఇచ్చిన టిఎస్ నంబర్ వచ్చి పిఎన్ జాబితాలో సైతం ప్రచురణ అయ్యిన తమ గృహాలు ప్రస్తుతం రెవెన్యూ అధికారులు చేస్తున్న జాబితాలో లేక పోవడం పట్ల సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎవరు అయోమయానికి గురి కావద్దని నిజమైన అర్హులైన భూ నిర్వాసితులందరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె రవి కుమార్, జెన్కో అధికారులు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలనే కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం

## -ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి రెడ్డి

మల్హర్, మార్చి 24 విజన్ ఆంధ్ర బీ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దతుండ్ల గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళపై తాము ఎదిగేలా ప్రోత్సహించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కుట్టుమిషన్ల శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ బండారి నర్సింగం, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఇప్ప ముండయ్య, ఉప సర్పంచ్ తాళ్ల రవీందర్, వార్డు సభ్యులు బండా విష్ణువర్ధన్ రెడ్డి, తాటికొండ కేశవ చారి, పింగిలి వంశీ, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండల రాహుల్, మాజీ సర్పంచ్ రాజు నాయక్,



ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమయ్య, నాయకులు కిషన్ నాయక్, జక్కుల వెంకటస్వామి, బియ్యాని కుమార్, జంబోజు రవీందర్, నరేష్, శ్రీనివాస్ అంజి ఏపిఎం హనుమంతరావు, సిసి చంద్రకళ, మండల ఇంచార్జ్ తిప్పల రజిత, సిఏలు మహేష్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 8వ రోజుకు చేరిన రైతుల రిలే నిరాహారదీక్ష

ఇబ్రహీంపట్నం, మార్చి 24 (విజన్ ఆంధ్ర ) : గ్రీన్ ఫీల్డ్ రోడ్డును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యాచారం మండలం మర్లకుంటతండాలో గిరిజన రైతులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష మంగళవారానికి 8వ రోజుకు చేరుకుంది. రైతుల దీక్షకు కురిమిద్ద గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంది శేఖర్ తమ మద్దతు ప్రకటించారు. రైతుల భూముల నుండి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు వేయొద్దని డిమాండ్ చేశారు. బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని కోరారు. తొలగించిన రైతుల పేర్లు తిరిగి ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరారు. రైతుల జీవితాల్లో ప్రభుత్వం మట్టి కొడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు పట్టా భూములు తీసుకోవద్దని హెచ్చరించారు. రైతుల పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగేంత వరకూ అండగా ఉంటామని చెప్పారు. ఈ రిలే నిరాహారదీక్షలో రైతులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గట్ల చిన్న కోటిరెడ్డి జ్ఞాపకార్థంగా చలివేంద్రంప్రారంభం...

పినపాక,మార్చి 24(విజన్ ఆంధ్ర) : పినపాక మండలం ఏడుళ్ల బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలోని సినిమా హాల్ సెంటర్‌లో గట్ల చిన్న కోటిరెడ్డి గారి జ్ఞాపకార్థంగా చలివేంద్రం (చలివాన్) ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఆయన కుమారుడు గట్ల బాలకోటిరెడ్డి, గట్ల బాలిరెడ్డి కలిసి గత పది సంవత్సరాలుగా ప్రతి వేసవిలో నిర్వహిస్తూ సేవా భావాన్ని చాటుతున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం మూడు నెలల పాటు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి, గ్రామస్తులకు మరియు ప్రయాణికులకు తాగునీరు అందుబాటులో ఉంచుతున్నారు. దీంతో స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, గట్ల కుటుంబం చేస్తున్న సేవను ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏడుళ్ల బయ్యారం గ్రామ పెద్దలు, గ్రామస్తులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొని గట్ల చిన్న కోటిరెడ్డి గారిని స్మరించుకున్నారు.



# అజ్జినతండాలోనే రేషన్ బియ్యం, ఫించన్లు సరఫరా చేయాలి

**- బండలేమూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్**

**- మంచాల తహాశీల్దార్, ఎంపీడీవోకు వినతి**

ఇబ్రహీంపట్నం, మార్చి 24 (విజన్ ఆంధ్ర ) : మంచాల మండలం బండలేమూర్ గ్రామానికి అనుబంధం అయిన అజ్జినతండాలోనే ప్రతి నెల అందజేసే రేషన్ బియ్యం, వృద్ధాప్య, వితంతు పెన్షన్లను అందజేయాలని బండలేమూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం మంచాల మండల తహసిల్దార్, ఎంపీడీవోలను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం తల్లిదారులకు అందజేసే రేషన్ బియ్యం, వివిధ రకాల పింఛన్లను బండలేముర్ గ్రామంలోని అందజేస్తుందని తెలిపారు. తద్వారా అజ్జినతండా గ్రామానికి చెందిన లబ్బిదారులు బండలేమురు గ్రామానికి వచ్చి తీసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. సుమారు 10 కిలోమీటర్లు నిత్యం కాలినడకన రావాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ప్రతినెల కాలినడకన ఆయాస పడుతూ రావలసిందిగా ఏర్పడుతుందని గుర్తు చేశారు. సమస్యల దృష్టిలో పెట్టుకొని నెలలో కనీసం రెండు రోజులు తండాలోనే పింఛన్లు అందజేసే విధంగా చూడాలని ఎంపీడీవోని కోరారు. మరోవైపు రేషన్ బియ్యం



తీసుకునేందుకు లబ్ధిదారులు కూడా అజ్జినతండా నుండి బండలేమూర్ గ్రామానికి రావాల్సి వస్తుందన్నారు. ఈ సంవత్సరం పరిష్కరించేందుకు కూడా ప్రతి నెలలో కనీసం రెండు రోజులు అజ్జినతండాలోనే రేషన్ బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంవత్సరంలో వచ్చే నెల నుంచి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బూడిద రమేష్, మాజీ వార్డు సభ్యులు ఆకారం కృష్ణ, నాయకులు కిషన్ నాయక్, హాథిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# గూడెంలో ఉత్సాహంగా ప్రారంభమైన 'జి.పి.ఎల్-5' క్రికెట్ టోర్నీ

**- విజేతలకు రూ. 20 వేలు, రన్నరప్‌కు రూ. 15 వేల నగదు బహుమతి**

**- టోర్నీని ప్రారంభించిన సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి**

చిన్నంబావి మార్చి24 :(విజన్ఆంధ్ర) : వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మంగళవారం జి.పి.ఎల్-5 క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి ఘనంగా ప్రారంభించారు. గత ఐదు సంవత్సరాలుగా నిరంతరాయంగా సాగుతున్న ఈ క్రీడా పోటీల్లో భాగంగా, ఈ ఏడాది ప్రథమ బహుమతిగా రూ. 20,000 నగదును సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి, ద్వితీయ బహుమతిగా రూ. 15,000ను ఎం. రవికుమార్ సాగర్ అందజేశారు. అలాగే షీల్డ్స్ కోసం డాక్టర్ ఎం. కృష్ణ యాదవ్ రూ. 11,500, మాజీ సర్పంచ్ మావిళ్ళపల్లి చక్రవర్తి రూ. 10,000 విరాళంగా ఇచ్చి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలు మూడు రోజుల పాటు



కొనసాగుతాయని, గెలుపొందిన జట్లకు ఈ నెల 27న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల మోహన్, శ్రీరాములు సాగర్, పెద్ద నరసింహ, మక్బుల్ పాషా, మురళీధర్ సాగర్, ఆర్ఎంపీ కృష్ణ యాదవ్, భగవాన్ సాగర్, ప్రవీణ్ సాగర్, సురేందర్ యాదవ్, అల్లం శివడు, కురుమయ్య యాదవ్, చిన్న నరసింహ, గోపాల్ యాదవ్, చిన్న ఉషన్, బాలకృష్ణ, శేఖర్ యాదవ్, చిన్న భాష, చాంద్ పాషా, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో ముగిసిన వార్షికోత్సవ వేడుకలు...

చౌటకూర్ మార్చి 24( విజన్ ఆంధ్ర) : ముగిసిన టెక్నోఫెస్ట్ ఉ త్సవాలు

చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న 14వ టెక్నికల్ ఫెస్ట్ 2026 ఉత్సవాలు మంగళవారం సాయంత్రం ముగిసాయి. రెండు రోజుల పాటు ఫ్లాష్ మబ్, ట్రెడిషనల్ డే, వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విశ్వనాథరాజు అధ్యక్షత వహించగా, ఆయన పర్యవేక్షణలో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఆయా డిపార్ట్మెంట్లకు సంబంధించి తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. కళాశాల ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు, విద్యార్థినీ, విద్యార్థులు కనబరిచిన ప్రతిభను ఆయన క్షుణ్ణంగా వివరించారు.

అనంతరం మెకానికల్ బ్రాంచి విద్యార్థులు మెకోరంజా, సీఎస్సీ విద్యార్థులు యుగ, సీఎస్ఎం అజెంట్రిక్స్ 2026 హకాథాన్, బ్లైండ్ కోడింగ్, టెక్ పిక్చనరీ విత్ ప్రాజెక్టు ఎక్స్ పో, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఎక్స్ట్రా నూతన ఆవిష్కరణలు చేశారు. మెటీరియల్, డిజైనింగ్, మునిసిపల్ అనుమతులు, నిర్మాణం, కూలీలు వంటి వాటిపై ప్రదర్శనలిచ్చారు. ఈసీఈ విద్యార్థులు ప్రాజెక్టు ఎక్స్పో తదితర ఆవిష్కరణలు చేపట్టారు. ఉత్సవాల ముగింపు రోజున అన్నీ విభాగాలకు



చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ట్రెడిషనల్ డే ఘనంగా నిర్వహించారు. దీంతో పాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయి. విద్యార్థులు వివిధ సినిమా పాటలకు డ్యాన్సులు చేసి ఉ ర్రుతలూగించారు. డీజే సౌండ్ మధ్య పోటాపోటీగా నృత్యాలు చేసి అలరించారు. ఆయా విభాగాలకు సంబంధించిన ఇంజీనరింగ్ బ్రాంచిలకు షీల్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్రావు, హెచ??వడీలు రజనేష్, జోషీశ్రీపాద్, శైలజ, బేబి శాలిని, డాక్టర్ సునీత, చంద్రశేఖరయ్య, శ్వేత, బోదన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను, ప్రశం స పత్రాలను అందజేశారు.

-ఇష్టంగా చదివితేనే ఏదైనా సాదించోచ్చు:

జెన్ టీయూ కళశాల లో చదివిన మోక్షిత, (మల్కాజిగిరి), శ్రావ్య, (వనపర్తి) లు డిప్యూటీ కలెక్టర్ నియమితులైన సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోక్షిత మాట్లాడుతూ ఇదే కళాశాలలో విద్యానభ్యసించిన తాము ముఖ్య అతిధులుగా వార్షికోత్సవానికి హాజరుకావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనం విద్యపై మక్కువతో అభ్యసిస్తే భవిష్యత్ లో ఏదైనా సాధించడానికి ఆస్కారం ఉ ంటుందన్నారు. 2021లో ఇంజనీరింగ్ పూర్తి చేసి, గ్రూప్స్ కి ప్రిపేర్ అయ్యాను, ఆ తర్వాత రెండు పర్యాయాలు గ్రూప్స్ పరీక్షలు రద్దు అయితే నిరాశ చెందకుండా పట్టుదలతో మళ్ళీ గ్రూప్స్ పరీక్షలు రాసి లక్ష్యాన్ని సాదించాను. మనం ఏ స్థాయిలో ఉన్న విద్య నేర్పిన గురువులను మర్చిపోవొద్దన్నారు. ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు కొనసాగాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం శ్రావ్య మాట్లాడుతూ నా తల్లిదండ్రులు ఇద్దరు చదువుకోలేదు కానీ వాళ్ళు నన్ను బాగా చదివించడాని చాలా కష్టపడ్డారు. ప్రభుత్వ పాఠశాల, కళశాలల్లో చదువుకున్నాను. జేఎన్టీయూ రెండో సంవత్సరం లో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యను, కానీ సివిల్స్ ర్యాంక్ సాధించాలన్నా పట్టుదలతో గ్రూప్స్ ప్రిపేర్ అయ్యాను. నా తల్లిదండ్రులతో పాటు గురువుల ప్రోత్సాహంతో డిప్యూటీ కలెక్టర్ ను కాగాలిగాను. చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి ని పెంచుకోవలని ఆమె సూచించారు. ఏ అవకాశాన్ని వదులుకోవొద్దని ఆమె హితవు పలికారు.

## షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్, 95వ వర్ధంతి వారోత్సవాల గోడ పత్రిక విడుదల పి వై ఎల్, జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య

గద్వాల మార్చి 24 (విజన్ ఆంధ్ర) : బ్రిటిష్ వలస పాలనపై తిరుగుబాటు జెండాఎత్తి విప్లవాగ్ని రగిలించిన యువ కిషోరాలు షహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా జరపాలని పివైఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య పిలుపునిచ్చారు.

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పివైఎల్ – రాష్ట్ర కమిటీలు ప్రచురించిన భగత్ సింగ్ 95వ వర్ధంతి వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరణ చేశారు.

ఈసందర్బంగా వారు మాట్లాడుతూ

భారత దేశంలో సామ్యవాదం, సార్వభౌమాధికారం, లౌకికవాదం, సోషలిజం, సమసమాజాన్ని స్వప్నించిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అమరులై నేటికీ 95 ఏండ్లు గడుస్తుందని అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించి యుక్త వయస్సులోనే ఉరికంబాన్ని ముద్దాడిన యోధులని అన్నారు. బ్రిటిష్ పార్లమెంట్ పై పొగ బాంబులు విసిరి వెన్నులో వణుకు పుట్టించారని అన్నారు. భగత్ సింగ్ సాహసం, తెగువ, త్యాగనిరతి, దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తి దాయకం అని అన్నారు.

అమెరికా సామ్రాజ్యవాద దాడులు, దేశంలో మోడీ ప్రభుత్వ ఫాసిస్ట్ విధానాలను నిరసిస్తూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జమ్మిచేడు కార్తీక్, ప్రేమ్ కుమార్, నాగరాజ్, జార్జి, బర్ల విజయ్, సత్యానందం, మన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



ఒంటిమిట్ట, మార్చి 24 (విజన్ ఆంధ్ర) ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో సంప్రదాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అర్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటల నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ గరుత్మంతుని సన్నిధులు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం ఉదయం 11.30 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నవీన్, ఆలయ అర్చకులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న న్యూఢిల్లీ లో స్కోచ్ అవార్డు అందు కోనున్న వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

అందించడం,ఆహార భద్రతను పరిరక్షించడం, ఆధునిక యంత్రాలతో వంటశాల మరియు ఆటోమేషన్ వినియోగం, సాంకేతికత సమర్థ వినియోగం, సరైన నిధుల వినియోగం, పంపిణీలో పారదర్శకత వంటి అంశాల్లో ఈ ప్రాజెక్ట్ విశేష ప్రతిభను చూపింది.

ఈ కృషి ని గుర్తించిన స్కోచ్ సంస్థ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ను ప్రశంసించింది 2026 మార్చి 28 న న్యూ ఢిల్లీ లోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో జరిగే 106 వ స్కోచ్ సమ్మిట్ అవార్డు ప్రదాన కార్యక్రమంలో భాగంగా వైఎస్‌ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వారు. స్కోచ్ అవార్డును స్వీకరించ నున్నారు. స్కోచ్ అవార్డు అనేది భారతదేశ అభివృద్ధికి దోహదపడే వ్యక్తులు,సంస్థలు మరియు ప్రాజెక్టులను గుర్తించడానికి స్వతంత్ర స్కోచ్ గ్రూప్ ఇచ్చే ఒక పురస్కారం.

# ఆస్తుల వ్యవహారం రాజకీయం కాదు

## జగన్ డైవర్షన్ గేమ్ ఆడుతున్నాడు వైయస్ షర్మిల



విజయవాడ /,కడప, మార్చి 24 (విజన్ ఆంధ్ర)వివేకానంద రెడ్డి హత్య కేసులో వాస్తవాలను పక్కదారి పట్టించేందుకే వైసీపీ నేతలు ఆస్తుల అంశాన్ని తెరపైకి తెస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. విజయవాడలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హత్య కేసు గురించి మాట్లాడుతుంటే, వాళ్లు ఆస్తుల గురించి మాట్లాడుతున్నారు. నాకు ఆస్తులు ఎజెండా కాదు, ఆస్తుల కోసం నేను రాజకీయం చేయడం లేదు. పులివెందులలో జరిగిన వివేకా హత్యను గుండెపోటుగా చిత్రీకరించిన కట్టుకథల వెనుక కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఉన్నారని నేను చెబితే, దానికి సమాధానం చెప్పలేక నాపై అపనిందలు వేస్తున్నారు అని ఆమె తీవ్రంగా మండిపడ్డారు.

తన తల్లి వైఎస్ విజయమ్మ రాసిన లేఖపై వైసీపీ చేస్తున్న విమర్శలను షర్మిల తీవ్రంగా ఖండించారు. ఆ లేఖ అబద్ధమైతే జగన్ నేరుగా తన తల్లిని అడగొచ్చు కదా అని సూటిగా ప్రశ్నించారు. విజయమ్మ లేఖ అబద్ధమని భావిస్తే, సాక్షి రిపోర్టర్‌ను పంపి ఆమె బైట్ తీసుకోవచ్చు కదా? ఆ ధైర్యం లేకే వైసీపీ నేతలతో అడ్డగోలుగా మాట్లాడిస్తున్నారు. ఆమె మండిపడ్డారు, వైఎస్సార్ ఆశయం ప్రకారం నలుగురు మనుమలందరికీ ఆస్తులు సమానంగా పంచాలని ఆ తల్లి ఆవేదన వ్యక్తం చేస్తే, దాన్ని కూడా ఫేక్ అనడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లిని, తనను విమర్శిస్తున్న వారిని సైతాన్లు, మొరిగే కుక్కలు గా షర్మిల అభివర్ణించారు. జగన్ తన విశ్వసనీయతను పూర్తిగా కోల్పోయారని, ఆమె ఘాటుగా స్పందించారు, సాక్షి పత్రికలో వైఎస్సార్ ఫోటో పెట్టుకుని సత్యమేవ జయతే అని రాస్తూ అబద్ధాలను ప్రచారం చేస్తున్నారనీ ఆస్తులే ముఖ్యం అనుకుంటే తాను తెలంగాణలో పార్టీ పెట్టేదాన్ని కాదని, ఆస్తుల కోసం కోర్టుకు వెళ్ళింది కూడా తాను కాదని షర్మిల గుర్తు చేశారు. అక్రమంగా వేరే వాళ్ళ ఆస్తులు అనుభవించాల్సిన దుస్థితి తనకు పట్టలేదని, జగన్ లాగా తనకు స్వార్థ రాజకీయాలు తెలియవన్నారు. దీన్నంతటిని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనిస్తున్నారని అయినప్పటికీ వారిలో ఏమాత్రం జాలి, కరుణ అనేది మచ్చుకైనా లేదని ఆమె తీవ్రంగా ఆరోపించారు

# పెన్‌పహాడ్‌లో ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి – సర్పంచ్ ఒగ్గు రవి



పెన్‌పహాడ్, మార్చి 24( విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని వ్యాపార లావాదేవీలను క్రమబద్ధీకరించేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం నడుం బిగించింది. గ్రామంలో వ్యాపారం నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా గ్రామ పంచాయతీ నుండి ట్రేడ్ లైసెన్స్ పొందాలని సర్పంచ్ ఒగ్గు రవి స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కరోబార్ కట్టోజ్ శ్రవణ్ కుమార్‌లతో కలిసి ఆయన వ్యాపారస్తులందరికీ అధికారికంగా నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో వ్యాపారస్తుల పాత్ర కీలకమని, ప్రతి చిన్న,పెద్ద వ్యాపార సంస్థ లైసెన్స్ కలిగి ఉండటం ద్వారా ఆ వ్యాపారానికి చట్టబద్ధత లభిస్తుందని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం లైసెన్సులు పొందడం వల్ల అటు వ్యాపారులకు గుర్తింపు, ఇటు పంచాయతీకి ఆదాయం చేకూరుతుందని, దీని ద్వారా గ్రామంలో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

అదేవిధంగా, పెన్‌పహాడ్ మండల కేంద్రం ప్రస్తుతం వ్యాపార వృద్ధికి ఎంతో అనువైన ప్రాంతమని, ఇక్కడ పెట్టుబడులు పెట్టే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సర్పంచ్ ఆశాభావం వ్యక్తం చేశారు. చుట్టుపక్కల అనేక గ్రామాలకు ఇది ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉండటం వల్ల కొత్తగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునే పెట్టుబడిదారులకు ఇది ఒక సువర్ణావకాశమని ఆయన తెలిపారు. కొత్తగా వచ్చే పెట్టుబడిదారులకు గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని, పారదర్శకమైన వాతావరణంలో వ్యాపారాలు నిర్వహించుకోవచ్చని భరోసా ఇచ్చారు. వ్యాపారస్తులందరూ సానుకూలంగా స్పందించి, తక్షణమే తమ ట్రేడ్ లైసెన్సుల ప్రక్రియను పూర్తి చేసి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ ఒగ్గు రవి పిలుపునిచ్చారు.

# నూతన పాలకవర్గం మిషన్ భగీరథ నల్ల బిల్లులురద్దు చేయాలి




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 24 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ మున్సిపల్ పాలకవర్గం పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలను బుధవారం రోజున మున్సిపాలిటీలో జరగబోయే పాలకవర్గ సమావేశంలో పరిష్కరించాలని బీఎస్పీ పార్టీ తరపున కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో రోజురోజుకు కోతుల సమస్య తీవ్రంగా ఉన్నదని,ప్రజలు గాయాలపాలై ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి విషయంలో అఖిలపక్ష పార్టీలు గత పది రోజుల క్రితం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని కలిసి ప్రత్యేక బడ్జెట్ ద్వారా కోతులను నివారించాలని విన్నవించామన్నారు. గతంలో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్లు ఉచితం అని బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పి బిల్లులు వసూలు చేయలేదు కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నల్ల బిల్లుల పేరిట సంవత్సరం 2015 నుండి ఇప్పటివరకు ఒక్కొక్క ఇంటిపై తొమ్మిది వేల రూపాయల బకాయిలు నమోదు చేయడం జరిగిందన్నారు. ఏదైనా సర్టిఫికెట్ల కొరకు మున్సిపాలిటీకి వెళితే ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఇట్టి సమస్యపై చర్చించి మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి నల్ల బిల్లుల నుండి ప్రజలను విముక్తి చేయాలన్నారు. హుస్నాబాద్ పట్టణ అంగడి సమస్యను రాజకీయం చేయకుండా నిబంధన ప్రకారం రెండవ వేలంపాటదారుకు కేటాయించాలని,ఒకవేళ మళ్లీ టెండర్ నిర్వహిస్తే నష్టం జరిగితే బాధితులు ఎవరని బిఎస్పి పార్టీ పక్షాన ప్రశ్నించారు. ఇట్టి విషయంలో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని బిఎస్పీ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేశారు. లేకపోతే వచ్చే ఎమ్మెల్యే ఎన్నికలలో పట్టణ ప్రజలు సరైన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్,ఎలగందుల శంకర్, మారేపల్లి సుధాకర్ పాల్గొన్నారు.



**తుఫాను వల్ల దెబ్బతిన్న అరటి రైతులను పరామర్శిస్తున్న - పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల**

పులివెందుల, మార్చి 24 (విజన్ ఆంధ్ర) పులివెందుల నియోజకవర్గం లో గడచిన కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న అరటి రైతులను రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల మంగళవారం ఉదయం సింహాద్రిపురం మండలంలో కసునూరు గ్రామంలో స్థానిక రైతులు, నాయకులు తో కలిసి అరటి పంటను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వైయస్ షర్మిల మాట్లాడుతూ అరటి రైతుల అరణ్య రోదనలు ప్రభుత్వానికి పట్టలేదని అదేవిధంగా టన్ను ధర మొన్నటివరకు 26 వేలు ఉండగా ఇప్పుడు పూర్తిగా రేటు పడిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు అదేవిధంగా వ్యాపారులు సిండికేట్ అయ్యి రైతులను రేటు లేకుండా నట్టేట ముంచుతున్నారని కోల్డ్ స్టోరేజ్ లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గడచిన వైసిపి ప్రభుత్వం లో కోల్డ్ స్టోరేజ్ కొరకు ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ వాటిని నెరవేర్చలేదని ఆమె తీవ్రంగా దుయ్యపట్టారు ప్రస్తుతం అరటి టన్ను ధర 4 వేలు పలకడం గగనమైందని ఆమె ఆరోపించారు అదేవిధంగా రైతులకు మొక్కలు ఇచ్చే విషయంలో సైతం మోసం జరుగుతుందన్నారు అదేవిధంగా రైతులకు ఎకరానికి రెండు నుంచి మూడు లక్షలు పెట్టుబడి అవుతుందని రైతులు ఆమెకు తెలిపారు అరటి రైతులకు కనీస గిట్టుబాటు ధర లేదని ఆమె వాపోయారు అదేవిధంగా పంట నష్టపోతే బీమా కూడా ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని గతంలో ఇవ్వవలసిన 170 కోట్లు భీమా ఇవ్వలేదన్నారు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కనీస జ్ఞానం లేదని ఆమె అన్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతులకు జరుగుతున్న నష్టం దృష్ట్యా ధరల స్థిరీకరణ చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పులివెందల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చేనేత సంఘాలలో జరిగిన అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**- చేనేత సహకార సంఘాల సమాచారం ఆర్టిఐ పరిధిలోకి రావా?**

**- నిర్లక్ష్య ధోరణిలో ఆర్టిఐ అధికారులు**

**చేనేత కార్మికుని ఆవేదన**

**- బద్వేలు ఆర్డిఓ ఆఫీస్ ఎదుట నిరాహార దీక్ష**



బద్వేలు,మార్చి 24 (విజన్ ఆంధ్ర) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత సంఘాలకు సంబంధించిన సమాచారాన్ని ఆర్టిఐ లో (సమాచార హక్కు చట్టంలో) ఉంచాలని బి కోడూరు మండలం రామసముద్రం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు పోలిశెట్టి శ్రీనివాసులు అన్నారు.సోమవారం సమాచార హక్కు చట్టం లో అవకతవకలు జరుగుతున్నాయని బద్వేలు ఆర్డిఓ కార్యాలయం ఎదుట సోమవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనేకసార్లు చేనేత సంఘాల అవినీతిపై సమాచార హక్కు కార్యాలయంలో సమాచారం కొరకు ఫిర్యాదులు చేసిన, చేనేత సంఘాల సమాచారం సమాచార హక్కుచట్టం లోకి రాదని అధికారులు నిర్లక్ష్య ధోరణితో సమాధానం ఇచ్చారని అన్నారని తెలియజేశారు. బి కోడూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలోని చేనేత సహకార సంఘం లో రెండు దఫాలుగా అవినీతి అక్రమాలు జరిగాయని విచారణ కూడా ఎదుర్కొన్నదని అధికారులకు తెలిపిన అధికారులు గత 12 సంవత్సరాలుగా అవినీతిపై అడిగిన సమాచారం తెలపకుండా చేనేత సహకార సంఘాలు సమాచార హక్కు చట్టం 2005 పరిధిలోకి రావంటునే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు మంజూరు చేసిందని నాలుగు అంశాలకు సంబంధించి తిరుపతి సిఐడి అధికారులు రికార్డు తీసుకెళ్లారని మూడు అంశాలకు సంబంధించి ఆడిటర్ చనిపోయాడని, ఐదు అంశాలకు మా కార్యాలయంలో సమాచారం అందుబాటులో లేదని అధికారులు నిర్లక్ష్యంగా పొంతన లేని సమాధానం ఇచ్చారని అన్నారు ఈనెల 17న ఆర్టిఐ కమిషన్ విచారణలో భాగంగా మొదటి దఫా రిజిస్ట్రేషన్ నకలు 1995 /94 లో ఈపి ఫైల్ వివరాలు, 2005లో జడ్జిమెంట్ విడుదల చేసిన వివరాలు ఆర్టిఐ ని కోరగా అఫ్డివిట్ లో ఆ వివరాలు తమ కార్యాలయంలో లేవని అధికారి తెలిపిన మేరకు సంబంధిత శాఖ కార్యాలయంలో తనిఖీ నిమిత్తం కమిషన్ ఆదేశించిందని అన్నారు. 1988లో చట్ట విరుద్ధంగా అవినీతి నెపంతో అధికారులే కేసు పెట్టి చేనేత సహకార సంఘాన్ని ఇతరులకు అధికారులే కట్టబెట్టి ఆ అధికారులు తిరిగి చట్ట వ్యతిరేక అవినీతికి అక్రమ లావాదేవీలకు పాల్పడ్డారని అన్నారు. అధికారుల్లో జవాబుదారితనం లేని కారణంగానే 12 సంవత్సరాలకు పైబడి అడిగిన సమాచారాన్ని ఇవ్వకుండా ప్రత్యక్షంగా ఆర్టిఐ ఏపీ సి ఎస్ 1964 యాక్ట్ చట్టాలకు అధికారులు తూట్లు పొడుస్తున్నారని అన్నారు 1990 నుండి చేనేత కార్మికులు స్థానికంగా లేని సంఘాలకు పలు రాష్ట్రాల్లో పవర్లూమ్స్ పై నేసిన బట్టలను మీటరు 30- 35 రూపాయలకు కొని సంఘాల వారు ప్రభుత్వానికి మీటర్ 100 నుండి 110 రూపాయల లకు విక్రయించి 50 కోట్లకు పైగా జరిపిన అక్రమ లావేదేవిపై కమిషన్ రూపంలో కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని ఆయన అన్నారు.అధికారులే అక్రమాలకు పాల్పడితే సామాన్య చేనేత కార్మికులకు న్యాయం ఎలా జరుగుతుందని ఆయన వాపోయారు ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి దుర్వి నియోగమైన సొమ్మును రికవరీ చేయాలని అన్నారు. అలాగే 1994- 95 నుండి 11,63, 742 రూపాయలను వడ్డీతో కలిపి రికవరీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే ప్రజా సమాచార హక్కుల అధికారులు స,హ,చట్టం 2005 నియమ నిబంధనల ప్రకారం 6(1) సమాచార అంశములకు పూర్తి సమాచారం ఇవ్వకుండా సమాచార అభ్యర్థి/ అప్పిలు దారుని అసంతృప్తికి గురిచేసి అసంపూర్ణ సమాచారం ఇచ్చి తప్పుదారి పట్టించినందుకు సెక్షన్ 19 (8) బి ప్రకారం అప్పిలు దారుని కష్ట నష్టానికి వ్యయ ప్రయాసాలకు తగిన పరిహారం ఇప్పించి అవినీతికి పాల్పడిన సంబంధిత సంఘాలపై క్రిమినల్ కేసు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులను ఆదేశించాలని ఆయన కోరారు.

# చట్టం 'ప్రైవేటు' కు చుట్టం !

మెట్ పల్లి మార్చి 24 (విజన్ ఆంధ్ర) : పాఠశాల స్థాయిలో ఫీజు నియంత్రణ చట్టం ఉన్నప్పటి కీ అమలుకు నోచుకోవడం లేదు. చట్టం తమ చుట్టం అన్నట్లుగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు పేదవారిని దోచుకుంటున్నాయి. తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అందినకాడికి దండుకుంటున్నాయి. కనికరం చూపకుండా ఫీ'జులుం' చూపుతున్నాయి. రాజకీయ, ధన బలం ఉండడంతో ఫీజు నియంత్రణపై సంబంధిత విద్యాశాఖధికారులు చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేసున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మెట్ పల్లి డివిజన్ పరిధిలోని మెట్ పల్లి పట్టణం,మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని పలు ప్రైవేటు పాఠశాలలో కనీస అర్హతలేని వారితో విద్యా బోధన చేయిస్తూ తల్లిదండ్రుల నుంచి రూ.వేలల్లోనే ఫీజులు వసూలు చేస్తు న్నారు. విద్యాశాఖధికారులు చర్యలు తీసుకుందామనుకుం టే చోటామోటా రాజకీయ నాయకులతో ఒత్తిడి తెస్తున్నారని సమాచారం.

**ఫీజు చెల్లిస్తేనే క్లాసు**

మెట్ పల్లి డివిజన్ పరిధిలోని మెట్ పల్లి పట్టణం,మల్లాపూర్, మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం మండల ల్లోని ప్రైవేటు పాఠశాలల్లో దాదాపు 50 వేలకు పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఫీజుల నియంత్రణ చట్టం అమలు కాకపోవడంతో పాఠశాలల నిర్వాహకులు సూచించిన విధంగానే ఫీజులు కడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ఫీజులు చెల్లించిన వారికే క్లాసులంటూ తెగేసి చెబుతుండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల




భాదలు అన్నీఇన్ని కావు. అప్పుచేసి ఫీజులు కట్టాల్సి వస్తుందని వాపోతున్నారు. పాఠశాలల నిర్వాహకులు బోర్డుల పై రకరకాల తోక, ముద్దు పేర్లతో తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తూ దండుకుంటున్నారు. అధిక ఫీజుల వసూలు చేస్తున్న వీరివైపు ఏ ఒక్కరూ కన్నెతి చూడకపోవడంతో పేద విద్యార్థులకు శాపంగా మారుతోంది.

**ఊసేలేని గవర్నింగ్ బాడి**

ట్రస్టు పేరుతో పాఠశాలను ఏర్పాటుచేస్తే ఆ విద్యాసంస్థ కు ప్రభుత్వ గుర్తింపు లభిస్తుంది. అలా ఏర్పాటైన పాఠశాల కు తప్పనిసరిగా గవర్నింగ్ బాడిని ఏర్పాటుచేయాలి. ట్రస్టు చైర్మన్, పేరెంట్ గవర్నింగ్బాడిని నియమించి, ఏయే తరగతులకు ఎంత ఫీజు తీసుకోవాలి. అర్హత మేరకు ఉపాధ్యాయులకు జీతం ఎంత చెల్లించాలనే నిర్ణయం తీసుకోవాలి. దీని ప్రకారమే జీతభత్యాలు చెల్లింపు, ఫీజుల వసూలు జరగాలి. ఇది ప్రతీ పాఠశాలలో అమలవ్వాలి. అయితే ఎక్కడా ఇది అమలవుతున్న దాఖలాలు లేవు. ఒక మెట్ పల్లి పట్టణంలోనే ప్రైవేటు, కార్పొరేట్ కలిపి 30 వరకు పాఠశాల లున్నాయి. కొన్ని పాఠశాలల్లో పేపర్పై మాత్రమే గవర్నింగ్ బాడిని చూపించి, మిగిలిన అన్ని పనులను యాజమాన్య మే చక్కదిద్దుకుంటోంది.

**కానరాని ఫీజుల పట్టిక**

ప్రతీ పాఠశాలలో తరగతుల వారీగా ఫీజు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలి. అలాగే ఉపాధ్యాయుల అర్హత వివరాలను ఇందులో పొందుపరచాలి. అయితే చాలా పాఠశాలల్లో ఫీజుల పట్టికను ఏర్పాటు చేయడం లేదని సమా చారం. ఫీజుల నియంత్రణ బాధ్యత అధికారులదేనన్న భావన తల్లిదండ్రుల్లో నెలకొంది తల్లిదండ్రులు బాధ్యతగా ప్రశ్నించడం మొదలు పెడితే అధిక ఫీజులను నియంత్రిచవచ్చని విద్యావేత్తలు చెబుతున్నారు. విద్యావంతులైన అధికారులకు ఫీజు నియంత్రణ చట్టంపై కొంత వరకైనా అవగాహన ఉంటుంది. అయినా వారు నోరు మెదపకపోవడం పై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**రాజకీయ నేతల ప్రమేయంతోనే..**

ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అత్యధిక భాగం పరోక్షంగా రాజకీయ నాయకులతో సంబంధం ఉన్న, గతంలో పలు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో పనిచేసిన వారు పెట్టుబడులు పెడుతూ దోపిడీ పర్వానికి తెరలేపుతుండడంతో విద్యాశాఖ అధికారులు లొసుగులు వారికి తెలియడం మూలంగా ఫీజు నియంత్రణ చట్టం ఉన్నప్పటికీ అమలు చేయడం లేదంటూ విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి. పైగా విద్యారంగాన్ని కార్పొరేట్ కు దారధత్తం చేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.





ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి వరంగల్ జిల్లా

బుధవారం, మార్చి 25 - 2026



# డీలిమిటేషన్‌కు అడుగులు..!




-పార్లమెంట్‌లో బిల్లుకు కేంద్రం సిద్ధం

-బిల్లు ఆమోదం పొందితే భౌగోళిక స్వరూపాల మార్పు

-50 శాతం లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల పెంపు

-ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ స్థానాల సంఖ్య12

పునర్విభజన తర్వాత 15నుంచి 18 వరకు పెరిగే ఛాన్స్

-మహిళల కు రిజర్వు కానున్న 33 శాతం స్థానాలు

2లో

## కొండెక్కిన ...

# నిత్యవసర సరుకులు



- సామాన్యుడి ఇంట పశ్చిమ ఆసియా ప్రభావం

3లో

## కల్తీ కారం ..

# గుట్టు రట్టు ..

- ఏనుమాముల సమీపంలో

పోలీసుల మెరుపు దాడులు



- మిర్చి తొడిమెలతో కారం తయారీ

- 70 కిలోల స్టాక్ స్వాధీనం

-నిర్వాహకులపై కేసు నమోదు

2లో

# 'డీ లిమిటేషన్'కు అడుగులు

" పార్లమెంట్ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం

" బిల్లు ఆమోదం పొందితే భౌగోళిక స్వరూపాల మార్పు

50శాతం వరకు లోక్సభ, అసెంబ్లీ స్థానాల పెంపు

ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో

అసెంబ్లీ స్థానాల సంఖ్య 12

" పునర్విభజన తర్వాత 15 నుంచి 18 వరకు పెరిగే ఛాన్స్?

మహిళలకు రిజర్వ్ కానున్న 33 శాతం స్థానాలు

**వరంగల్ మార్చి24(విజన్ ఆంధ్ర) :** దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. లోక్సభ, అసెంబ్లీ స్థానాలను 50 శాతం మేర పెంచేలా కీలక బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ నిర్ణయం అమలైతే ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారనుంది. ప్రస్తుతం ఉన్న 12 అసెంబ్లీ స్థానాల సంఖ్య 15 నుంచి 18 వరకు పెరిగే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్రం యూనిట్ గా పెరిగితే ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2 నుంచి 3, ఉమ్మడి జిల్లాలో ఉన్న స్థానాల్లో యాభై శాతం పెరిగితే 6 అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉంది. ఈ మార్పులతో జిల్లాలోని రాజకీయ సమీకరణలు సమూలంగా మారుతాయి. నియో జకవర్గాల సంఖ్య పెరిగితే ఉమ్మడి జిల్లాలోని పాత సరిహద్దులు మారతాయి. పలు జిల్లాల్లో కొత్త నియోజకవర్గాలు ఏర్పడతాయి. ఒక జిల్లాలోని మండలాలు మరో జిల్లాలోని నియోజకవర్గంలోకి వెళ్లే ఛాన్స్ ఉంది. దీనివల్ల భౌగోళికంగా నియోజకవర్గాల స్వరూపం మారిపోతుంది. ఓటర్ల సంఖ్య ప్రాతిపదికన కొత్త ప్రాంతాలను కలుపుతూ విభజన జరుగుతుంది. మొత్తానికి ఒక నియోజకవర్గం పూర్తిగా ఒకే జిల్లాలో ఉండే విధంగా ప్రతిపాదనలు జరగవచ్చని విశ్లేష కులు బాస్తున్నారు.

## -మారనున్న లెక్కలు

స్థానాల పెంపుతో రిజర్వేషన్ల ప్రక్రియలో భారీ మార్పులు వస్తాయి. ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వ్ అయిన స్థానాల సంఖ్య పెరుగుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా అమల్లోకి వస్తే లెక్కలు మరింత సంక్లిష్టంగా మారతాయి. జనరల్ స్థానాలు రిజర్వ్ కావొచ్చు. రిజర్వ్ అయిన స్థానాలు జనరల్ గా మారే అవకాశం ఉంటుంది. పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట వంటి అనేక నియోకవర్గాల్లో సామాజిక సమీకరణలు సైతం మారుతాయి. 33 శాతం స్థానాలు మహిళలకు రిజర్వ్ కానున్నందున ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏ అసెంబ్లీ స్థానాలు మహిళలకు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందనే చర్చ కూడా తెరపైకి వచ్చింది.

## -సిట్టింగ్ లు, ఆశావహుల ఆందోళన

నియోజకవర్గాల మార్పుతో ప్రస్తుత ఎమ్మెల్యేల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుంది. తమ సొంత కేడర్ ఉన్న మండలాలు వేరే నియోజకవర్గంలోకి వెళ్తే సిట్టింగ్లు ఇబ్బంది పడతారు. వచ్చే




ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశావహుల ఆశలు గల్లంతయ్యే ప్రమాదం ఉంది. నియోజ కవర్గం రెండుగా చీలిపోవడం వల్ల పట్టున్న ప్రాంతం చేజా రవచ్చు. కొత్త రిజర్వేషన్ల వల్ల సీటు దక్కని పరిస్థితి ఎదుర వుతుంది.

## -2029 ఎన్నికల నుంచే మార్పులు చేర్పులు..

2023 సెప్టెంబరులో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రకారం, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వే షన్లు 2034 నుంచి అమల్లోకి రావాలి. రాజ్యాంగంలోని అధికరణలు 170(3), 81(3) నిబంధనల మేరకు, 2026 తర్వాత వెలువడే జనాభా లెక్కల ఆధారంగా నియో జకవర్గాల పునర్విభజన జరగాలి. అయితే, తాజా పరిణా మాల ప్రకారం 2027 మార్చి 1 నాటికి జనగణన ప్రక్రియ పూర్తి కానుంది. వెంటనే నియోజకవర్గాల పునర్విభజనను చేపట్టే అవకాశం ఉంది. తద్వారా రిజర్వేషన్ల అమలును అనుకున్నదానికంటే ముందే పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# కల్తీ కారం గుట్టురట్టు

" ఎనుమాముల మార్కెట్ సమీపంలో పోలీసుల మెరుపు దాడులు

మిర్చి తొడిమలతో కారం తయారీ.. 70 కిలోల స్టాక్ స్వాధీనం

నిర్వాహకులపై కేసు నమోదు

**వరంగల్ మార్చి 24(విజన్ ఆంధ్ర) :** ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ రాయుళ్లపై వరంగల్ పోలీసులు, ఆహార భద్రతా అధికారులు కొరడా ఝుళిపించారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఒక ఇండస్ట్రీస్లో నిబంధనలకు విరుద్ధంగా కల్తీ కారం తయారు చేస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం అధికారులు మెరుపు దాడులు నిర్వ హించారు.

## -తొడిమలే ముడిసరుకుగా..

సాధారణంగా పారేసే మిర్చి తొడిమలను ఉపయోగించి, వాటికి రంగులు అద్ది కల్తీ కారం తయారు చేస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. ఈ కేంద్రం నుంచి సుమారు 70 కిలోల కల్తీ కారం నిల్వలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆహార భద్రతా అధికారులు కృష్ణమూర్తి, మౌని కలతో కలిసి సీఐ సురేశ్ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

**కఠిన చర్యలు తప్పవు**

అనంతరం అధికారులు మాట్లాడుతూ.. తక్కువ ధరకే



వస్తుందని ప్రజలు ఇలాంటి కల్తీ కారాన్ని కొని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి కల్తీకి పాల్ప డుతున్న సదరు ఇండస్ట్రీ నిర్వాహకులపై కేసు నమోదు చేశామని, దర్యాప్తు కొనసాగు తోందని పోలీసులు తెలిపారు. ఇలాంటి అక్ర మాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.



# తైబజార్ వేలం పాట వాయిదా

### మండల పంచాయతీ అధికారి శేషు సర్పంచ్ గాడిపెల్లి మహేందర్



**పర్వతగిరి మార్చి 24 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామం లో మంగళవారం గ్రామ పంచాయతీ తైబజార్ వేలం పాట ఎంపీఓ శేషు , సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ అధ్వర్యం లో గ్రామ ప్రజల సమక్షం లో వేలం పాట నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాటలో 5 గురు డిపాజిట్ దారులుపాల్గొన్నారు.ఈరగాని సాంబయ్య మోటాపోతుల సుదర్శన్ ఎస్ కె.సమ్రీన్ సాలెహా కనుకుట్ల అశోక్ ఈరగాని మధు 5 గురు ఆశావాహులు పాల్గొనడం జరిగింది ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1: 30 వరకు వేలం పాట పందగ వారిలో మొదటి పాట దారుడు ఈరగాని మధు 33 లక్షలు రెండవ పాటదారులు ఎస్ కె.సమ్రీన్ సాలెహా 32 లక్షల 95 వేలకు పాడారు. పోయిన సంవత్సరం తైబజార్ వేలం పాట 37 లక్షల 65 వేలకు వేలం పాట ద్వారా తైబజార్ దక్కించుకున్నారు.ఈ సంవత్సరం గ్రామ పంచాయతీ పాలకవర్గం,ప్రభుత్వ అధికారులు వేలం నిర్దేశం విధంగా వేలం పాట ఎవ్వరు పడానందున ఈ వేలం పాట తేదీ 26-03-2026 గురువారనికి వాయిదా వేయడం జరిగిందని మండల పంచాయతీ అధికారి శేషు, గ్రామ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ యాకాంత, గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహినుద్దీన్ , కారోబార్ యాకయ్య,గాడిపెల్లి శేషయ్య , గొడుగు సారయ్య రాపోలు యాకయ్య ,అబర్ల రాజ్ కుమార్, ఎస్ కె.బాషుమియా, రాపోలు రవి, గాడి పెల్లి రాజబాబు, ముంజంపల్లి రాజు, ఈరగాని అఖిల్ , ఎస్ కె.మహబూబాలి ఎస్ కె.ఆజాద్, బుర్ర మహేందర్, గజ్జి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కొండెక్కిన నిత్యావసరాల ధరలు

**సామాన్యుడి ఇంట పశ్చిమాసియా యుద్ధ ప్రభావం**

**“ ఆకాశాన్ని అంటిన నిత్యావసర సరుకుల ధరలు**

**“ జాబితాలో బియ్యం, పామాయిల్, ప్లాస్టిక్ వస్తువులు..**

**“ దిగుమతులు తగ్గడం.. షిప్పింగ్ చార్జీలు పెరగడమే కారణం**

**- కొండెక్కిన కోడి ధరలు.. కిలో రూ.380 వరకు అమ్మకాలు**

**“ ఉమ్మడి జిల్లా అంతటా ఇదే పరిస్థితి**

**వరంగల్ మార్చి24(విజన్ ఆంధ్ర) :** పశ్చిమాసియాలో రేగిన యుద్ధ జ్వాలలు భారత్లోని ప్రతి సామాన్యుడి వంటింట్లో మంట పుట్టిస్తున్నాయి.. ఎక్కడో వేల కిలోమీటర్ల దూరంలో జరుగుతున్న అంతర్జాతీయ ఉద్రిక్తతలు స్థానిక మార్కెట్లపై పెను ప్రభావాన్ని చూపుతున్నాయి. ఒకవైపు నిత్యావసరాల ధరలు చుక్కలనంటుతుంటే, మరోవైపు చికెన్ ధరలు ఆల్ టైమ్ రికార్డును సృష్టిస్తున్నాయి. కిలో చికెన్ ధర కొన్ని ప్రాంతాల్లో ఏకంగా రూ.400 మార్కును తాకడం విస్మయానికి గురి చేస్తోంది. ధరల పెరుగుదల జాబితాలో నూనెలు, బియ్యం, ప్లాస్టిక్ వస్తువులు ఉన్నాయి. నిత్యవసరాల ధరలు చుక్కలు చూపిస్తుండటంతో, రెక్కాడితే గానీ డొక్కాడని

### - కొండెక్కిన కోడి ధర

వేసవి ఎండల తీవ్రత పౌలీ రంగాన్ని కోలుకోలేని దెబ్బ తీసింది. భానుడీ భగభగలకు కోళ్ల ఫారాల్లో వేలాది కోళ్లు మృత్యువాత పడటంతో ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. సప్లై తగ్గి డిమాండ్ పెరగడంతో చికెన్ ధరలు రికార్డు స్థాయికి చేరాయి. దీనికి తోడు ప్రస్తుతం ముహూర్తాల సీజన్ కావడంతో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల కోసం చికెన్ వినియోగం విపరీతంగా పెరిగింది. పౌల్ట్రీ యజమానులు పెరిగిన మేత ఖర్చులు, కోళ్లను



కాపాడుకోవడానికి చేసే అదనపు ఖర్చులను వినియోగదారులపైనే వేస్తున్నారు. ప్రస్తుతం స్కిన్ లెస్ చికెన్ ధర రూ.380 వరకు పలుకుతుండగా, నాటు కోడి ధర రూ.900 వరకు ఉండటం గమనార్హం. రాబోయే మే నెలలో ఎండలు మరింత ముదిరితే ఈ ధరలు సామాన్యుడికి శాశ్వతంగా దూరమయ్యే ప్రమాదం ఉందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సామాన్యుడు తన కుటుంబాన్ని పోషించుకోలేని దుర్భర పరిస్థితి దాపురించింది. ఒకవైపు ఆదాయం పెరగక, మరోవైపు ఖర్చులు భారమై సామాన్యుడి బతుకు భారంగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లా అంతటా దాదాపు ఇదే పరిస్థితులు నెలకొన్నాయి.

### -నింగినంటుతున్న ధరలు

అంతర్జాతీయంగా ముడిచమురు ధరల పెరుగుదల రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. యుద్ధం కారణంగా దిగుమతులు నెమ్మదించడం, షిప్పింగ్ ఛార్జీలు పెరగడం వల్ల మార్కెట్లో ప్రతి వస్తువు ధర భారంగా మారింది. గతంలో కిలో రూ.70 నుంచి రూ.80 మధ్య ఉన్న బాస్మతి బియ్యం ఇప్పుడు రూ.110కి చేరింది. సామాన్యులు వాడే సాధారణ బియ్యం 25 కిలోల బస్తాపై ఏకంగా రూ.200 వరకు అదనపు భారం పడింది. ప్లాస్టిక్ ముడిసరకు దిగుమతి తగ్గిపోవడంతో నిత్యం శుభకార్యాల్లో విని యోగించే గ్లాసులు, విస్తళ్లు, ప్యాకింగ్ కవర్ల ధరలు కూడా రెట్టింపయ్యాయి. గతంలో 100 విస్తళ్ల ప్యాకెట్ రూ.120కి వచ్చేది. ఇప్పుడు అది రూ.160కి చేరింది. ఈ అదనపు ఖర్చులు మధ్యతరగతి, పేద కుటుంబాల బడ్జెట్ను తలకిందులు చేస్తున్నాయి.

### -తక్కువ కొలతతో అమ్మకాలు

ధరల పెరుగుదల ఒక ఎత్తయితే, కొన్ని కంపెనీలు ప్యాకింగ్ కొలతలు తగ్గించి వినియోగదారులను తెలివిగా మోసం చేస్తున్నాయి. సాధారణంగా ఒక లీటరు అంటే 910 గ్రాముల



పరిమాణంతో వంట నూనె ప్యాకెట్లను విక్రయించేవారు. కానీ, ఇప్పుడు యుద్ధ ప్రభావం పేరుతో ధరను స్వల్పంగా పెంచి, లోపల ఉండే నూనె పరిమాణాన్ని ఏకంగా 795 గ్రాములకు తగ్గించేశాయి. కేవలం ప్యాకెట్ ధరను మాత్రమే చూసే సామాన్య వినియోగదారులు లోపల గ్రాముల లెక్కను గమనించలేకపోతున్నారు. దీనివల్ల ఐదుగురు సభ్యులున్న ఒక కుటుంబం నెలకు విని యోగించే సగటు నూనెలో వారికి తెలియకుండానే పెద్ద మొత్తంలో నష్టం జరుగుతోంది. ఇది ముమ్మాటికీ వినియోగదారులను తప్పుదోవ పట్టించ డమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### -కృత్రిమ కొరత?

యుద్ధం వల్ల నిజంగానే ధరలు పెరిగాయా లేదా ఇది హోల్ సేల్, రిటైల్ వ్యాపారుల మాయాజాలమా అన్న సందేహాలు బలంగా వ్యక్తమవుతున్నాయి. అంతర్జాతీ యంగా ముడిసరకు ధరలు పెరిగిన మాట వాస్తవమే అయినా, దానిని సాకుగా చూపి కొందరు. వ్యాపారులు విపరీతమైన లాభాలను ఆర్జిస్తున్నారు. పాత ధరలకు కొన్న నిల్వలను కూడా గోడౌన్లలో దాచిపెట్టి, కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. మార్కెట్లో వస్తువులు లేవనే భ్రమను కల్పించి, కొత్తగా పెరిగిన ధరలకే పాత స్టాక్ను విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రభుత్వం ధరల నియంత్రణపై నిఘా పెట్టకపోవడం, తనిఖీలు నిర్వహించక పోవడం వ్యాపారులకు వరంగా మారింది. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిల్వలపై దాడులు చేయకపోతే సామాన్యుడి పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది.



## లక్ష కనకాంబరాలతో భద్రకాళికి పుష్పార్చన

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 24(విజన్ ఆంధ్ర):** శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆరవ రోజు సందర్భంగా అమ్మవారికి లక్ష కనకాంబర పూలతో లక్షపుష్పార్చన నిర్వహించారు. మంగళవారం ఉదయం సుప్రభాత సేవ నిర్వహించారు. నిత్యాహ్నికం జరిపారు. అనంతరం కల్పోక్త విధానంలో జపహోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేషంగా పూజలు నిర్వహించారు. లక్షపుష్పార్చన చేసి నివేదనలు సమర్పించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, కృష్ణవేణి దంపతులు పాల్గొన్నారు. సేవలను నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.



## నిందితులపై కేసు నమోదు

### పర్వతగిరి ఎస్ ఐ. బి. ప్రవీణ్



**పర్వతగిరి, మార్చి 24 ( విజన్ ఆంధ్ర ):** అల్లాడి రమేష్, తండ్రి నరసయ్య, 37 సంవత్సరాలు ,ముదిరాజ్ ,వ్యవసాయం,గ్రామం.గోపనపల్లి ఫిర్యాదిని కొలిపాక మధు (34 సం.)సూర అశోక్ (45 సం.),సూర రమేష్ (40 సం.)భూస నరేష్ (30 సం.)సురరాజు (39 సం.)అనువారు కుల బహిష్కరణ చేసి తన వద్ద 50 వేల రూపాయలు డిపాజిట్ పెట్టించి , అట్టి డబ్బులు ఖర్చు చేసి ఇష్టం వచ్చినట్లు నానా బూతులు తిట్టి బెదిరించిన విషయంలో పర్వతగిరి పోలీసు వారు కేసు నమోదు చేసి పై ఐదుగురిని రిమాండ్ చేయనైనదని పర్వతగిరి ఎస్సై బి. ప్రవీణ్ తెలియజేశారు

## అక్రమ జోక్యాలను నిలిపివేసి రక్షణ కల్పించండి

**వరంగల్ ఆర్డీఓ కి వినతిపత్రం అందించిన ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన బిద బాధితులు**



**పర్వతగిరి, మార్చి 24 ( విజన్ ఆంధ్ర ) :**వరంగల్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీవో కి పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామానికి చెందిన రైతులు వినతి పత్రం అందించారు. సదరు గ్రామ కంఠం భూమి 1952 నుండి 1971 వరకు రిటైర్డ్ కల్నల్ మురళీధర్ రావు ఆధీనంలో ఉండి, అనంతరం 1971లో పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన చిదురాల ఉపేందర్ ఖరీదు పూర్వకంగా కొనుగోలు చేసిన ఈ భూమిపై చిదురాల ఉపేందర్ కుటుంబానికి సంపూర్ణ హక్కులు ఉన్నట్లు 2018లో కోర్టు తీర్పు వెలువడినది, అలాగే పోలీస్ రక్షణ ఉత్తర్వులు కూడా జారీ చేయబడ్డాయి. 2007లో కొద్దిమంది (సుమారు 14) ఇబ్బందికి గురి చేయగా వారిపై సివిల్ దావా వేసి 2018 లో చిదురాల ఉపేందర్ కుటుంబ సభ్యులకి అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే, ఇటీవలి కాలంలో కొంతమంది వ్యక్తులు రాజకీయ ప్రేరేపనలతో అధికారులకు తప్పుడు సమాచారం అందిస్తూ, మా స్వాధీన హక్కుల్లో అక్రమంగా జోక్యం చేసుకుంటూ మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కోర్టు తీర్పు ద్వారా రిజిస్ట్రేషన్ అయిన గ్రామ కంఠం భూమిని ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన ప్లాట్లపై అక్రమ జోక్యాలను నిలిపివేసి రక్షణ కల్పించాలని ఆర్డీవోకి విజ్ఞప్తి చేసినట్లు రైతులు తెలిపారు. విచిత్రం ఏమిటంటే గ్రామ కంఠం భూమి అమ్మకం కొనుగోలు సమయంలో సాక్షిగా సంతకం చేసిన వ్యక్తి, కొంతమంది వ్యక్తులతో కలిసి కొనుగోలు దారులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాట్స్ వినియోగదారులు మాలోతు పటియా నాయక్ మాలోతు లక్ష్మణ్ పర్మినెంట్ ఇంజక్షన్ ఆర్డర్ డిగ్రీ హోల్డర్స్ చిదురాల వేణుగోపాల్ చంద్రశేఖర్ భూమి విక్రయదారులు సంపెల్లి వెంకటేశ్వర్లు దొమ్మటి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు



## బాలల భద్రత, సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ /పర్వతగిరి,మార్చి 24 ( విజన్ ఆంధ్ర ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా విద్య మరియు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పర్వతగిరిలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (ఐ+ఆర్ఎ) పాఠశాలలో మంగళవారం బాలల భద్రత మరియు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లలు సైబర్ మాధ్యమాలను విస్తృతంగా వినియోగిస్తున్న నేపథ్యంలో వాటి వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని తెలిపారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించాలని అన్నారు.




అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకుండా ఉండటం, అపరిచితులతో ఆన్‌లైన్ సంభాషణలు నివారించడం వంటి ప్రాథమిక జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు సూచించారు.

సైబర్ నేరాల నుండి రక్షణ పొందేందుకు ప్రభుత్వ సంస్థలు సూచిస్తున్న మార్గదర్శకాలను పాటించడం ద్వారా భద్రతను మెరుగుపరచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీబీసీడీవో పుష్పలత, డీఎస్సీడీవో భాగ్యలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నారాయణ, డిఎండబ్ల్యు ఓ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధిపై గళమెత్తిన ఎంపీ కడియం కావ్య

**వరంగల్ మార్చి 24(విజన్ ఆంధ్ర) :** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య గారు గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించాల్సిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) అమలులో జరుగుతున్న లోపాలపై లోక్‌సభలో ప్రశ్నించారు. ఈ పథకం కింద 125 రోజుల వరకు ఉపాధి కల్పించే అవకాశం ఉన్నప్పటికీ, వరంగల్ జిల్లాలో ఆ లక్ష్యం సాధనలో తీవ్ర వైఫల్యం ఉన్నదని ఎంపీ పేర్కొన్నారు. 2023-24 సంవత్సరంలో 100 రోజులకు పైగా ఉపాధి పొందిన కుటుంబాలు కేవలం 42 మాత్రమే ఉండగా, 2024-25లో అది మరింత తగ్గి 29 కుటుంబాలకు పరిమితమైందని వెల్లడించారు. ఈ సంఖ్యలు రాష్ట్రం,దేశ సగటుతో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆవేదన వ్యక్తం చేశారు.. జిల్లాలో నీటి సంరక్షణ, ఫార్మ్ పాండ్లు, చెక్‌డ్యాంలు, సాగునీటి, భూగర్భ జలాల పునరుద్ధరణకు సంబంధించిన పనులు చేపట్టినప్పటికీ---గత రెండేళ్లలో 5,348 పనులు పూర్తయ్యి



రూ. 65 కోట్లకు పైగా వ్యయం జరిగినప్పటికీ---గ్రామీణ కుటుంబాలకు సరిపడ ఉపాధి కల్పించడంలో అసలు లక్ష్యం నెరవేరలేదని ఎంపీ గారు పేర్కొన్నారు.

2025లో తీసుకొచ్చిన "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ)" చట్టం కింద 125 రోజుల ఉపాధి హామీ అమలు ఇంకా ప్రారంభం కాలేదని ఎంపీ తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ హామీని అమలు చేయాలని, తెలంగాణలో పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని డా. కడియం కావ్య గారు డిమాండ్ చేశారు.

దీంతో వరంగల్ జిల్లాలోని గ్రామీణ కుటుంబాలకు అదనపు పనిదినాలు, సమయానికి వేతనాలు లభించి జీవనోపాధి మెరుగుపడుతుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

## దర్గా ప్రాంతంలో నల్లాల కనెక్షన్ ఇవ్వాలని వినతి

పర్వతగిరి, మార్చి 24 ( విజన్ ఆంధ్ర ): పర్వతగిరి మండలం అన్నారం దర్గా పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వం భూమి సర్వేనెంబర్ 489/2 గత 30 సంవత్సరాలుగా చిన్నచిన్న ఆవాసాలు వేసుకొని జీవిస్తున్న వారికి నల్ల కలెక్షన్లు మంజూరు చేయాలని మండల పంచాయతీ అధికారి శేషాంజన్ స్వామి కి వినతి పత్రం సమర్పించారు. వివరాల్లోకి వెళితే పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో గత 30 సంవత్సరాలుగా సుమారు వందమంది జీవనోపాధి కోసం చిన్నచిన్న ఆవాసాలు ఏర్పాటు చేసుకొని చిన్నచిన్న వ్యాపారులు చేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. గ్రామపంచాయతీకి సంవత్సరానికి 37 లక్షల ఆదాయం వచ్చే వనరు ఈ దుకాణాల ద్వారా మరియు కోడి,యట టికెట్ల ద్వారా లభిస్తుంది. ఎన్నిసార్లు వీళ్ళు మొరపెట్టుకున్నాను నల్ల కలెక్షన్లు ఇవ్వడం లేదని బాధితులు వాపోతున్నారు.

ఇప్పటికైనా చొరవ తీసుకొని ఆర్టికల్ 21 ప్రకారం ప్రజలకు జీవించే హక్కులు భాగంగా నీరు, గాలి,ఆవాసం కల్పించాల్సిన బాధ్యత స్థానిక సంస్థలపై ఉందని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపోలు యాకయ్య,షేక్ మహబూబ్ అలీ,మదర్,సద్దాం,రాజు తదితరులు పాల్గొన్నారు



# సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలి

**పర్వతగిరి ఎస్ఐ. బి. ప్రవీణ్**

**పర్వతగిరి, మార్చి 24 ( విజన్ ఆంధ్ర ):** సైబర్ నెరాల పై అవగాహన కలిగి ఉండాలి అని పర్వతగిరి ఎస్సై. ప్రవీణ్ అన్నారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల, (సోమారం), పర్వతగిరి లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో – 99 భాగంగా పాఠశాలలో ప్రిన్సిపల్ ఏ. శైలజ రాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ సందర్భంగా ఎస్సై. ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థినిలు సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలని,ఈ సమాచారం మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని మరియు బాల్య వివాహాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, చక్కని క్రమశిక్షణతో విద్యార్థులు, మంచి అలవాట్లు చేసుకొని విద్యార్థులు చదువులో ముందుండాలని అన్నారు,అనుమాస్పద వ్యక్తులకు



వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వకూడదని సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సమాచారం అందించాలని తెలిపారు, ఆన్లైన్లో వచ్చేటువంటి సమాచారాన్ని తెలుసుకొని తగిన విధంగా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి .రేవతి, సుజాత మరియు ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లలో వేగం పెంచండి

**కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల తీరు పరిశీలన...**

**వరంగల్ మార్చి24(విజన్ ఆంధ్ర) :** క్షేత్రస్థాయి లో పన్ను వసూళ్లలో వేగం పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్/బల్దియా కమి షనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయప డ్డారు. మంగళవారం నగర పరిధిలోని 54 వ డివిజన్ పరిధి కే యు సి రోడ్ సమీపం లో కలెక్టర్/కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి పన్ను వసూళ్ల తీరును పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యక్షం గా పన్నుల వసూళ్ల విధానాన్ని పరిశీలించి సూచనలు చేస్తూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపుకు దశ కు చేరుకుంటున్న ప్రస్తుత తరుణంలో పన్నుల లక్ష్యాన్ని చేరుకోవాల్సిన అవసరం ఉందని ఇందుకోసం



నగరం లోని ప్రతి గృహానికి వెళ్లి ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లను చేపట్టాలని అన్నారు. అనంతరం గృహ వినియోగదారుడు చెల్లించిన పన్ను సంబంధ రసీదును కలెక్టర్ చెల్లింపుదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరి నరేష్, వార్డు ఆఫీసర్ జెస్సీ, ప్రియదర్శిని బిల్ కలెక్టర్ శ్రీని వాస్, తదితరులు పాల్గొన్నారు.

# కోమటి కుంటలో రియల్ ఎస్టేట్ దందా

**వరంగల్ /వర్ధన్నపేట మార్చి24(విజన్ ఆంధ్ర) :** వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో కోమటి కుంటలను లక్ష్యంగా చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం దందాగా మారిందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ కుంటలను ప్లాట్లుగా మార్చి లేఅవుట్లు చేసి సొమ్ము చేసుకోవాలని చూస్తున్నారని వారు చెబుతున్నారు.సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన కోమటి కుంటతో పాటు, ఇల్లంద గ్రామంలో గొలుసుకట్టు విధానంలో నిర్మించిన దాదాపు 15 కుంటలు ఉన్నాయి. వర్షాధార పంటలను దృష్టిలో ఉంచుకుని కాకతీయ రాజులు ఈ గొలుసుకట్టు కుంటలను నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. వర్షపు నీరు ఒక కుంట నుంచి మరొక కుంటకు చేరుతూ చివరకు ఊర చెరువులో కలిసే విధంగా ఈ వ్యవస్థ పనిచేస్తుంది.

ఇలాంటి కుంటలను గత ప్రభుత్వాల కాలంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ



పథకం, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చేశారు. అయితే ఇప్పుడు అదే కుంటలను చదును చేసి ప్లాట్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఒక కుంటను చదును చేస్తే మిగతా కుంటలను కూడా విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామంలో మరికొందరు పట్టాదారులపై ఆరోపణలు ఉన్నాయి. ఇలా కుంటలను నాశనం చేస్తే భూగర్భ జలాలు తగ్గిపోవడంతో పాటు వ్యవసాయం దెబ్బతిని, భూములు బీడుగా మారే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి.. జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని ఈ పనులను నిలిపివేయాలని గ్రామ ప్రజలు, రైతులు కోరుతున్నారు

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన గంట రవికుమార్

**వరంగల్ మార్చి24(విజన్ ఆంధ్ర) :** భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఢిల్లీలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.



అనంతరం రాబోవు వరంగల్ గ్రేటర్ మున్సిపల్ ఎన్నికల గురించి చర్చించారు.

## శ్రీరామనవమి సీత - రామచంద్ర కళ్యాణమహోత్సవములకు రు.21000/- విరాళం ఇచ్చిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**పర్వతగిరి / రాయపర్తి, మార్చి 24 ( విజన్ ఆంధ్ర )** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం అరేగూడెం గ్రామంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల పర్యటనలో భాగంగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు స్థానిక ఉత్సహ కమిటీ వారి విన్నపం మేరకు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రహరీ గోడ నిర్మాణ పనులకు మరియు 'శ్రీరామనవమి ప్రయుక్తతీరుకళ్యాణ మహోత్సవములు 2026' కార్యక్రమ నిర్వహనకు ఎస్ ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 21000 రూపాయలు విరాళం ప్రకటించినారు.ా== ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించిన ఈ సహాయంను మంగళవారం ఉత్సహ కమిటీకి రాయపర్తి మండల మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, వంగళ నర్సయ్య,చిట్యాల వెంకన్న, తోట నర్సింగం, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్ ఆధ్వర్యంలో అందించినారు.స్థానిక సర్పంచ్ బల్లకారి యాకయ్య, ఉప సర్పంచ్ కంటరి బిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల నర్సింహా, వార్డ్ నెంబర్ లు యర కుమారస్వామి, వాడికిలా లక్ష్మయ పార్టీ ముఖ్య నాయకులు ఎంగిలి అనిల్, ముస్కు మోహన్ రెడ్డి, తుమ్మలపల్లి రాజు,సాంబరాజు,వాడికేలా మహేందర్, పోరండ్ల బిక్షపతి, కడుదుల సంపత్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 28న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

## ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలా గీతాంబ, జి.యల్.శ్రీదేవి

**సంగెం మార్చి 24 విజన్ ఆంధ్ర** : వరంగల్, హనుమకొండ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా రాజీ పడదగిన కేసులను గుర్తించి ఈ నెల 28న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ మొత్తంలో పరిష్కారం జరిగేలా కృషి చేయాలని ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, జి.యల్.శ్రీదేవి సూచించారు. మంగళవారం వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించిన మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ "రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం ఈనెల 28 న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం లో వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టు మరియు నర్సంపేట, పర్కాల కోర్టులలో నిర్వహించతలపెట్టామని తెలియజేశారు.

ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడం కొరకు వరంగల్, హనుమకొండ జిల్లాల వివిధ న్యాయమూర్తులతో, పోలీసు, రెవెన్యూ అధికారులతో, వరంగల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ, కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను, రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు మరియు చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ



కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ-లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ మరియు చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి, ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటివరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1056 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 608, ఎన్.ఐ.యాక్ట్ - 150, ఎం.ఎ.సి.టి.- 47, మనీ రికవరీ-13, అదర్ సివిల్ -28, ఎలక్ట్రిసిటి కేసులు- 210, బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ కేసులు - 1500, బి.ఎస్.యన్.ఎల్. ప్రీ-లిటిగేషన్ కేసులు-150 అని తెలిపారు. ఈ కేసులను పరిష్కరించుటకు వరంగల్ జిల్లాలో-09, నర్సంపేట మండల కోర్టులో-02 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.

ఇప్పటివరకు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 751 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 555, ఎన్.ఐ.యాక్ట్ - 68, ఎం.ఎ.సి.టి.- 46, వివాహ సంబంధ కేసులు-38, మనీ రికవరీ-05, సివిల్ - 39, బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ కేసులు - 3164, బి.ఎస్.యన్.ఎల్. ప్రీ-లిటిగేషన్ కేసులు-225 అని తెలిపారు. ఈ కేసులను పరిష్కరించుటకు హనుమకొండ జిల్లాలో-08, పర్కాల మండల కోర్టులో-02 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకునేలా సహకరించాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి ప్రి-లోక్ అదాలత్ ను న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రి-లోక్ అదాలత్ కక్షిదారుల కేసును ఇరుపక్షాల అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి సులభతరం అవుతుందని భావిస్తున్నాము. రాజీ పడదగు కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను సాయంత్రం 5.00 గంటలలోపు రాజీ కుదుర్చుకునేలా ఏర్పాటు చేశామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శులు యం.సాయి కుమార్, జి.రామలింగం పాల్గొన్నారు.

# క్షయ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం : కలెక్టర్





**వరంగల్, మార్చి 24 (విజన్ ఆంధ్ర )** : వరంగల్ జిల్లాను క్షయ (టిబి) రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పిలుపునిచ్చారు. మంగళవారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా 'ఎస్..! వి కెన్ ఎండ్ టిబి' (వం..! ఔవ ఝుఅ జుఅస ుదీ) అనే నినాదంతో నిర్వహించిన అవగాహన ర్యాలీని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఆమె జెండా ఊపి ప్రారంభించారు. సికేఎం కాలేజ్ జంక్షన్ నుండి దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ఈ ర్యాలీ కొనసాగింది.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. క్షయ వ్యాధి అంటువ్యాధి అయినప్పటికీ, సరైన సమయంలో గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని తెలిపారు. "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కల్పించి, బాధితులకు తక్షణ పరీక్షలు, ఉచిత చికిత్స అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. రోగులకు 'పోషణ అభియాన్' కింద అందాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందించాలని సూచించారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజల అవగాహన పెరగడం వల్ల క్షయ కేసులు తగ్గుముఖం పడుతున్నాయని వివరించారు. గత ఏడాది 1,263 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 298 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. వైద్య సిబ్బంది నిరంతరం శ్రమిస్తే జిల్లాను టీబీ రహితంగా మార్చడం సాధ్యమేనని ధీమా వ్యక్తం చేశారు.

?ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు కావేటి కవిత రాజు, సురేష్ జోషి, బస్వరాజ్ కుమారస్వామి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, డాక్టర్ అరుణ్ జోషి, డాక్టర్ విజయకుమార్, వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, టీబీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సురేందర్, ఆశా కార్యకర్తలు, మేధా నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ సద్వినియోగం చేసుకోవాలి

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న కలెక్టర్ డా. సత్యశారద

**వరంగల్ / పర్వతగిరి మార్చి 24 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండల కేంద్రంలో పిఎం శ్రీ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో మంగళవారం బాలల భద్రత మరియు సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం ఘనంగా ప్రజల వద్ద పాలన -- 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్యశారద ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సైబర్ భద్రతపై ముఖ్య సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ శ్రీమతి జి. సంధ్యారాణి కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ అవగాహన పోస్టర్లను అతిథులు అధికారికంగా విడుదల చేశారు. ఈ పోస్టర్ల ద్వారా విద్యార్థులకు సైబర్ భద్రతపై కీలక సందేశాలను చేరవేశారు.విద్యార్థులకు ఆన్‌లైన్‌లో జాగ్రత్తలు పాటించడం, వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకోవడం, అపరిచితులతో సంభాషణకు దూరంగా ఉండడం వంటి అంశాలపై వివరించారు. సైబర్ నేరాల నుండి ఎలా రక్షించుకోవాలో అవగాహన కల్పించారు.అలాగే, ఏవైనా అనుమానాస్పద విషయాలు గమనించినప్పుడు వెంటనే పెద్దలకు తెలియజేయాలని, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 మరియు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ. పుష్పలత , డిఎసిసిడిఓ. భాగ్యలక్ష్మి , డిటిడబ్ల్యూఓ నారాయణరెడ్డి , డీఎండబ్ల్యూఓ. రమేష్ , శ్రీ శ్రీనివాస్ , డి ఎచ్ ఓ.ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ విజయకుమార్ , ఏఎస్పీ వేణుగోపాల్ , డీఈఓ కార్యాలయం అధికారులు, సైబర్ క్రైమ్ విభాగం అధికారులు, ఉమా మేడం, చైల్డ్ వెల్ఫేర్ విభాగం ప్రతినిధులు, ఎంపీడీఓ శంకర్ నాయక్, పర్వతగిరి పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్ , పర్వతగిరి సీఐ. బి.రాజగోపాల్ , ఎస్ఐ.బి. ప్రవీణ్ , పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

